

అండగా ఉండండి: మత్స్యకారులకు మంత్రి సవిత పిలుపు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం సరికాదు : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 344 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 30-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు

# అదనపు నిధులు మంజూరు

**పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులకు ప్రోత్సాహం**

విశాఖలో ఏఐజీ ఆసుపత్రి ఏర్పాటుకు 9 ఎకరాల భూమి కేటాయింపు

టిడ్కో ఇళ్ల మౌలిక వసతుల కోసం రూ.4,450 కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ

అమరావతిలో వీధిపోటు ప్లాట్ల స్థానంలో వేరేవి ఇచ్చేందుకు రైతులకు అవకాశం

అంతర్జాతీయ అథ్లెట్ జ్యోతి యర్రాజీకి గ్రూప్-1 ఉద్యోగం, ఇంటి స్థలం



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. పోలవరం ప్రాజెక్టును వేగవంతం చేయడం, మిగతా 2లో

### 'గీతం భూ కబ్జాపై పవన్ మాట్లాడాలి..

# పచ్చ మీడియాకు కళ్లు లేవా?'

**విశాఖలో భూ కేటాయింపులు దేశంలోనే పెద్ద స్కాం.**

విశాఖలో గీతం సంస్థ భూ కబ్జాపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ స్టాండ్ ఏమిటని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రశ్నించారు.

గతంలో విశాఖలో ఊగిపోయిన పవన్ ఇప్పుడు ఎందుకు మాట్లాటం లేదు.

ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే రాష్ట్రం మీకు రాసి ఇచ్చినట్లు కాదు అని ఘాటు విమర్శలు చేశారు.



విశాఖలో గీతం సంస్థ భూ కబ్జాపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ స్టాండ్ ఏమిటని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రశ్నించారు. గతంలో విశాఖలో ఊగిపోయిన పవన్ ఇప్పుడు ఎందుకు మాట్లాటం లేదు. విశాఖలో మిగతా 2లో

## జగన్‌కు అధికారం సూట్ కాలేదు: షర్మిల



- 2027లో జగన్ పాదయాత్ర చేస్తుండడంపై షర్మిల స్పందన
- ఈ యాత్ర ప్రజల కోసం కాదు అధికారం కోసమేనన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్
- జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని హితవు

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "జగన్‌కు అధికారం సూట్ కాలేదు" అంటూ మిగతా 2లో

### 'జల్ జంగిల్ జమీన్' స్ఫూర్తితో

# అరకును అభివృద్ధి చేస్తాం

బొర్రా గుహలను అభివృద్ధి చేస్తున్నాం..
జీవనోపాధి పెంచేందుకు చర్యలు..
అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా ఏపీ తూర్పు తీరం
అరకు ఉత్సవం మన సంస్కృతిని కాపాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తోందని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు



అరకు ఉత్సవం మన సంస్కృతిని కాపాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తోందని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఏపీ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ సంకల్పమని వెల్లడించారు. అరకు ఉత్సవ్ -2026లో మంత్రులు కందుల దుర్గేశ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. అరకు ఉత్సవ్‌లో కళాకారులను మిగతా 2లో

### గంజాయి, డ్రగ్స్ నిర్మూలన పట్ల 70 శాతం ప్రజలు

# సంతృప్తిగా ఉన్నారు

**అజిత్ పవార్ అంత్యక్రియల్లో నారా లోకేశ్**

**గంజాయి సాగును పూర్తిగా అరికట్టాం**

**పూర్తిగా అరికట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి**

- బారామతిలో అజిత్ పవార్ అంత్యక్రియలు
- నివాళి అర్పించిన నారా లోకేశ్
- అంత్యక్రియలకు హాజరైన అనగాని, కృష్ణదేవరాయలు, మాగుంట
- ఎన్జీవోల ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని సూచన
- కేజీ నుంచి పీజీ వరకు డ్రగ్-ఫ్రీ ఏపీ కరిక్యులమ్ అమలుకు చర్యలు తీసుకోవాలని సూచన
- గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణపై మంత్రుల ఉపసంఘం సమావేశంలో మంత్రి లోకేశ్
- సింగపూర్, ఆస్ట్రేలియా, మలేసియా, ఫ్రాన్స్‌లోని విధానాలను అధ్యయనం చేయాలన్న లోకేశ్
- సుప్రీంకోర్టు గైడ్ లైన్స్‌ను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలన్న మంత్రి
- ఫేక్ న్యూస్, కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు కట్టడి చేయాలన్న మంత్రి



రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చేపట్టిన కఠిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పూర్తిస్థాయిలో అరికట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ భౌతికకాయాన్ని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ సందర్శించి నివాళులు అర్పించారు. బారామతిలో నిర్వహించిన అజిత్ పవార్ అంత్యక్రియల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. దివంగత అజిత్ పవార్ కు నివాళులర్పించిన వారిలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, మిగతా 2లో

## మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం: ప్రభుత్వానికి వైవీ స్ట్రాంగ్ వార్నింగ్



- తిరుమల లడ్డూ కల్తీ కేసులో కోర్టులో సీబీఐ నివేదిక సమర్పించిన నేపథ్యంలో అధికార కూటమి, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం మరింత పెరిగింది.
- తమ హయాంలో శ్రీవారి లడ్డూలో జంతు అవశేషాలు కలవలేదని సీబీఐ తేల్చిందని, కానీ కూటమి నాయకులే తమపై దుష్ప్రచారం చేశారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు.
- జగన్ ప్రభుత్వ హయాంలో కల్తీ జరిగిందని, కానీ బుకాయిస్తున్నారని కూటమి నేతలు కౌంటర్లు ఇస్తున్నారు.

తిరుమల లడ్డూ కల్తీ కేసులో కోర్టులో సీబీఐ నివేదిక సమర్పించిన నేపథ్యంలో అధికార కూటమి, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం మరింత పెరిగింది. తమ హయాంలో శ్రీవారి లడ్డూలో జంతు అవశేషాలు కలవలేదని మిగతా 2లో

## కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం.. ప్రముఖ నేత సహా 15 మంది మృతి

మృతుల్లో ప్రముఖ మానవ హక్కుల నేత డియోజెనెస్ క్వింటెరో

టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఎయిర్ కంట్రోల్‌తో సంబంధాలు కట్

ప్రమాదంలో ఎవరూ బతకలేదని అధికారికంగా ప్రకటన



కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. దేశ ఈశాన్య ప్రాంతంలోని నార్టే డి సెంటాండర్ ప్రావిన్స్?లో ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ సటెనాకు చెందిన మిగతా 2లో

# ఒప్పందం చేసుకోకుంటే మారణహోమమే

ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

బద్ధ శత్రువు ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి దాడుల హెచ్చరికలు చేశారు.

అణ్వాయుధాల్లో వినియోగం కోసం కొనసాగిస్తున్న అత్యంత నాణ్యమైన యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని తక్షణం నిలిపేయాలని ఇరాన్‌కు సూచించారు.




బద్ధ శత్రువు ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి దాడుల హెచ్చరికలు చేశారు. అణ్వాయుధాల్లో వినియోగం కోసం కొనసాగిస్తున్న అత్యంత నాణ్యమైన మిగతా 2లో

### జగన్‌ను రాజకీయాల్లో లేకుండా

# చేయాలని చూస్తున్నారు.



- సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు.
- తిరుమల లడ్డూ కల్తీ పై కోర్టుకు సీబీఐ రిపోర్టు ఇచ్చిన నేపథ్యంలో ఆమె స్పందించారు.

సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ పై కోర్టుకు సీబీఐ రిపోర్టు ఇచ్చిన నేపథ్యంలో ఆమె స్పందించారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ దుష్ప్రచారం చేసిందని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ నెయ్యిలో జంతువుల అవశేషాలు లేవని మిగతా 2లో

### మా అమ్మ పుట్టిన రోజు.. రెండు జిరాఫీలను

# అడాప్ట్ చేసుకుంటున్నా

**జిరాఫీలను దత్తత తీసుకున్న పవన్**

**ఉప్పాడ రక్షణ గోడ ప్రాజెక్టుపై ముందడుగు!**

**కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ**

**రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులపై చర్చలు**

- ఉప్పాడ తీరప్రాంత కోత నివారణకు రక్షణ గోడపై ప్రధానంగా చర్చ
- సీ వాల్ ప్రతిపాదనలకు కేంద్రం నుంచి సానుకూల స్పందన
- తమ అమ్మ పుట్టిన రోజు అని, ఈ సందర్భంగా రెండు జిరాఫీ లను అడాప్ట్ చేసుకుంటున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. విశాఖను ఆయన సందర్శించారు.
- జంతు సంరక్షణలో భాగంగా రెండు జిరాఫీలను తాను అడాప్ట్ చేసుకుంటున్నానని పేర్కొన్నారు.
- ప్రతి ఒక్కరూ కూడా జంతు సంరక్షణకు కృషి చేయాలని పవన్ పిలుపునిచ్చారు.
- అంతకుముందు జూలోని పూల తోటలను పవన్ కల్యాణ్ పరిశీలించారు.
- ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌పై సీతాకోక చిలుకలు వాలుతూ చూపరులను ఆకట్టుకున్నాయి.
- ఇక పవన్ కల్యాణ్ అయితే సీతాకోక చిలుకల వాలడంపై సంతోషం వ్యక్తం చేశారు.
- తనను తాను జంతు ప్రేమికుడిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి నిరూపించుకున్నారు.

తమ అమ్మ పుట్టిన రోజు అని, ఈ సందర్భంగా రెండు జిరాఫీ లను అడాప్ట్ చేసుకుంటున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. విశాఖను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ జంతు సంరక్షణలో భాగంగా రెండు జిరాఫీలను తాను అడాప్ట్ మిగతా 2లో

ఈసారి భారీ మెజారిటీతో వర్ధన్నపేటలో ఆరూరి రమేశ్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అయితే దయచేసి కొత్త, పాత అని చూడవద్దని, అందరినీ సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.



## ఏపీకి త్వరలో 750 ఎలక్ట్రిక్ బస్సులు



- విజయవాడలోని ఆర్టీసీ కార్యాలయంలో స్త్రీశక్తి పథకంపై ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో కలిసి సమీక్షించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఇప్పటివరకు సుమారు 40 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారన్న మంత్రి
- అధునాతన సౌకర్యాలతో కూడిన ఎలక్ట్రిక్ బస్సులు త్వరలో అందుబాటులో వస్తాయని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ రవాణా రంగంలో కీలక మార్పులకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, త్వరలోనే రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. విజయవాడలోని ఆర్టీసీ కార్యాలయంలో నిన్న స్త్రీశక్తి పథకంపై ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో మిగతా 2లో

అఖండ భూమి

శుక్రవారం 30-01-2026

## కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం.. ప్రముఖ నేత సహా 15 మంది మృతి

ఒక చిన్న విమానం బుధవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న ఇద్దరు సిబ్బంది, 13 మంది ప్రయాణికులతో సహా మొత్తం 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ప్రముఖ రాజకీయ నాయకుడు, మానవ హక్కుల కార్యకర్త డియోజెనెస్ క్వింటెరో కూడా ఉండటంతో దేశవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. HK4709 రిజిస్ట్రేషన్ నంబర్ గల ఈ విమానం, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:42 గంటలకు కుకుటా విమానాశ్రయం నుంచి బయలుదేరింది. 40 నిమిషాల ఈ ప్రయాణం ప్రారంభమైన కొద్దిసేపటికే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో విమానానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అప్రమత్తమైన అధికారులు కురాసికా అనే మారుమూల గ్రామీణ ప్రాంతంలో విమానం కూలిపోయినట్లు గుర్తించారు. వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి.విమానం ఉన్న ప్రదేశాన్ని గుర్తించిన తర్వాత అందులో ఎవరూ ప్రాణాలతో మిగిలిలేరని అధికారులు ధ్రువీకరించినట్లు కొలంబియా రవాణా మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ విషాద ఘటనపై కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఈ మరణాలు నన్ను తీవ్రంగా కలచివేశాయి. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం అధికారులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## ఒప్పందం చేసుకోకుంటే మారణహోమమే

యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని తక్షణం నిలిపేయాలని ఇరాన్‌కు సూచించారు. మాట వినకపోతే మారణహోమం తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు తన సొంత సామాజికమాధ్యమం ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌పెట్టారు. " భారీ స్థాయిలో యుద్ధనౌకలు, సైన్యం ఇరాన్ దిశగా కదులుతోంది. అత్యంత శక్తివంత ఆయుధాలతో, ఉత్సుకతతో, సదుద్దేశంతో సాయుధులు ఇరాన్? వైపుగా వెళ్తున్నారు. ప్రతిష్ఠాత్మక యుద్ధ విమాన వాహకనౌక 'అబ్రహం లింకన్' ఈ బలగాలకు సారథ్యం వహిస్తోంది. వెనెజువెలాలో మాదిరే ఆపరేషన్?కు సిద్ధమవుతోంది. వెనెజువెలాలో తరహాలో మిషన్‌ను పూర్తిచేసేందుకు ఉత్సాహం చూపిస్తోంది. అవసరమైతే వేగంగా, హింసాత్మకంగా పని పూర్తిచేస్తారు. ఇరాన్ త్వరగానే చర్చలకు ముందుకొస్తుందని ఆశిస్తున్నా. అణ్వాయుధాలు ప్రయోగించాల్సిన పరిలేకుండానే సామరస్యంగా చర్చలు జరుపుదాం. సమయం మించిపోతోంది. ఇప్పటికైనా ఇరాన్ మాతో ఒప్పందం కుదుర్చుకోవాలి. లేదంటే ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్ సిద్ధంగా ఉంది. ఇరాన్ వినాశనం తప్పదు. మేం చేసే తదుపరి దాడి దారుణంగా ఉంటుంది. అలా జరక్కుండా చూసుకోండి" అని ట్రంప్ హెచ్చరించారు. దాడులు చేస్తామని భయాందోళనలు ఓవైపు పెంచుతూ మళ్లీ చర్చలకు కూర్చోవాలంటే కుదరదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్? అరాగ్చీ వ్యాఖ్యానించిన కొన్ని గంటలకే ట్రంప్ పైవిధంగా మరోసారి హెచ్చరికలు చేయడం గమనార్హం.

## మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం: ప్రభుత్వానికి వైవీ స్ట్రాంగ్ వార్నింగ్

సీబీఐ తేల్చిందని, కానీ కూటమి నాయకులే తమపై దుష్ప్రచారం చేశారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో కల్తీ జరిగిందని, కానీ బుకాయిస్తున్నారని కూటమి నేతలు కౌంటర్లు ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో టీటీడీ మాజీ చైర్మన్, ప్రస్తుత ఎంపీ వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. విచారణపై తమకు నమ్మకం లేకనే..విచారణను కోరామని గుర్తు చేశారు. CBI రిపోర్ట్ రాకముందే కూటమి నేతలు తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. కూటమి నేతల తప్పుడు ప్రచారంపై మళ్లీ కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలవలేదని ఐదీ× రిపోర్ట్ ఇచ్చిందన్నారు. తామ నిలిపివేసిన నాలుగు ట్యాంకర్లకు కూటమి ప్రభుత్వం అనుమతిచ్చిందని చెప్పారు. ఆ నెయ్యితో లడ్డూలు చేశారని.. దీనికి ప్రభుత్వం ఏం సమాధానం చెప్తుందని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు.

## జగన్‌కు అధికారం సూట్ కాలేదు: షర్మిల

సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు ఆయన అసలు నైజం బయటపడిందని, ఆయన తన స్వభావం మార్చుకోవాలని హితవు పలికారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 2027లో జగన్ చేపట్టనున్న పాదయాత్రపై ఆమె తీవ్రంగా స్పందించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు."ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే అతడికి అధికారం ఇచ్చి చూడాలని అబ్రహం లింకన్ అన్నారు. మనం జగన్‌కు అధికారం ఇచ్చి చూశాం. అతడి పనితీరు ఎలా ఉందో గమనించాం. జగన్‌కు అధికారం సూట్ కాలేదని అర్థమైంది" అని షర్మిల అన్నారు. జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని, అప్పటివరకు దేవుడు కరుణించడని, ప్రజలు కూడా ఆదరించరని ఆమె వ్యాఖ్యానించారు.2027 జూలైలో చేపట్టే పాదయాత్ర గురించి ఇప్పుడే ఎందుకు ప్రకటించాలని షర్మిల ప్రశ్నించారు. "ఆ యాత్ర కేవలం అధికారం కోసమే తప్ప ప్రజల కోసం కాదు. మేం ఇప్పుడు ఉపాధి హామీ కూలీల కోసం యాత్ర చేస్తున్నాం. జగన్ ఎవరి కోసం, ఏ ప్రయోజనం కోసం యాత్ర చేస్తున్నారో చెప్పాలి" అని నిలదీశారు.గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రజలకు చేసిందేమిటని షర్మిల ప్రశ్నించారు. "మద్యపాన నిషేధం హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నకిలీ మద్యంతో ఏరులై పారించి వేల కోట్లు సంపాదించారు. వేల ఏళ్ల నాటి రుషికొండను బోడిగుండు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల మధ్యకు ఎప్పుడైనా వచ్చారా? కనీసం సొంత పార్టీ నాయకులకైనా అపాయింట్‌మెంట్ ఇచ్చారా? కేవలం ఎన్నికలకు ముందు 'సిద్ధం' సభల పేరుతో హడావుడి చేశారు" అని తీవ్రంగా విమర్శించారు.

## ఏపీకి త్వరలో 750 ఎలక్ట్రిక్ బస్సులు

కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు.స్త్రీశక్తి పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఇప్పటివరకు సుమారు 40 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని ప్రభుత్వం భారంగా కాకుండా, ప్రజల పట్ల బాధ్యతగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ విజయానికి 48 వేల మంది ఆర్టీసీ సిబ్బంది కృషే ప్రధాన కారణమని ఆయన ప్రశంసించారు. రాష్ట్రంలో ప్రజారవాణా వ్యవస్థను మరింత ఆధునికీకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రెట్రోఫిట్మెంట్? బస్సులపై పరిశీలన కొనసాగుతోందని, అధునాతన సౌకర్యాలతో కూడిన ఎలక్ట్రిక్? బస్సులను త్వరలో అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. పల్లెవెలుగు సర్వీసుల్లోనూ ఏసీ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళలు ఉచితంగా ప్రయాణించేలా అన్ని ప్రాంతాల్లోనూ ఏసీ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

## జగన్‌ను రాజకీయాల్లో లేకుండా చేయాలని చూస్తున్నారు.

కోర్టుకు సీబీఐ నివేదిక ఇచ్చిందని, అయినా జగన్ పై దుష్ప్రచారం కొనసాగిస్తున్నారని ఆమె మండిపడ్డారు. దేవుడిని అడ్డంపెట్టుకుని జగన్‌ను రాజకీయాల్లో లేకుండా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.సీఎం చంద్రబాబు ఇచ్చే ప్యాకేజీలను కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వేషాలు మార్చుతున్నారని విమర్శించారు. కల్తీ వివాదం బయటకు వచ్చిన సమయంలో పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేశారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఏ దిక్ష చేస్తారని రోజా ప్రశ్నించారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కొవ్వు కలవకపోయినా భక్తుల మనోభావాలు దెబ్బతిశారని, ఇందుకుగాను ప్రజలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని ఆర్కే రోజా డిమాండ్ చేశారు.జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు సంబంధించిన రాసలీలల వీడియో వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది జనసేన కాదని, మహిళల జీవితాలతో ఆడుకుంటున్న 'కామసేన' అని ఆమె తీవ్రంగా ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే శ్రీధర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఆమె సొంత నియోజకవర్గమైన నగరిలో వైసీపీ శ్రేణులతో కలిసి భారీ నిరసన చేపట్టారు.

## అండగా ఉండండి: మత్స్యకారులకు మంత్రి సవిత పిలుపు

తెలివికి, ధైర్యానికి మారుపేరు మత్యకారులని, సముద్రంతో పోరాడి చేపలను వేటాడి సమాజానికి అందిస్తారని మంత్రి ఎస్. సవిత అన్నారు.విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గురువారం ఏపీ మత్స్య సహకార సంఘాల సమాఖ్య (ఆఫ్ కాఫ్) చైర్మన్, పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సవిత మాట్లాడుతూ మత్స్యకారులు ఎప్పటి నుంచో తమ ప్రభుత్వానికి అండగా ఉంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వారు చేసిన కృషి అమోఘమని పేర్కొన్నారు. బీసీలంటే తమ ప్రభుత్వమని.. దివంగత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి రామారావుచెప్పిన మాటలను ఆమె గుర్తు చేశారు. బీసీల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారని సవిత తెలిపారు.

## కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం సరికాదు : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం సరికాదని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం శోచనీయమని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆయన సీతాఫలమండి లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలనను సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు నోటీసులు జారీ చేస్తోందని విమర్శించారు. ప్రజలకు అందించిన హామీలను పాలకులు విస్మరించారని, ప్రజాగ్రహం నుంచి దృష్టిని మళ్లించేందుకు కొత్త వ్యూహాలు వెతుకుతున్నారని ఆరోపించారు.

## గంజాయి, డ్రగ్స్ నిర్మూలన పట్ల 70 శాతం ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీనేత లావు కృష్ణదేవరాయలు, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఉన్నారు.మరోవైపు అజిత్ పవార్ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. అంత్యక్రియలకు కేంద్రమంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ హాజరయ్యారు. మహారాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర మంత్రులు, ఇతర పార్టీలకు చెందిన కీలక నేతలు కూడా హాజరయ్యారు.రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు పట్ల 70 శాతం ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, మిగిలిన 30 శాతం మంది కూడా సంతృప్తి చెందేలా దృష్టి సారించాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ముప్పును అరికట్టేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, ప్రణాళికలపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చేపట్టిన కఠిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు.పూర్తిస్థాయిలో అరికట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్జీవోల ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని, డ్రగ్స్‌పై విద్యార్థుల్లో అవగాహన కలిగించేలా కేజీ నుంచి పీజీ వరకు డ్రగ్-ఫ్రీ ఏపీ కరిక్యులమ్ అమలుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈగల్ యాప్‌ను లీప్ యాప్‌కు అనుసంధానించాలని మంత్రి ఆదేశించారు.నిర్ణీత వయసుకు లోబడిన మైనర్లను సోషల్ మీడియాకు దూరంగా ఉంచే విషయమై విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సోషల్ మీడియా జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడంపై సచివాలయంలో ఏర్పాటుచేసిన మంత్రుల బృందం సమావేశానికి మంత్రి లోకేశ్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, చిన్నారులపై సోషల్ మీడియా నిషేధం విధించే అంశంపై సింగపూర్, ఆస్ట్రేలియా, మలేషియా, ఫ్రాన్స్‌లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు గైడ్ లైన్స్‌ను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలని అన్నారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, మలేషియాలో మై డిజిటల్ ఐడీ, పాస్ పోర్టు వివరాలతో ఈ-కేవైసీ అనుసంధానం ద్వారా 16సంవత్సరాల పైబడిన వారికి మాత్రమే సోషల్ మీడియా యాక్సెస్ ఉందని వెల్లడించారు. చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్న విషయమై మంత్రుల బృంద సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎంత వయోపరిమితి విధించాలనే విషయమై వివిధ దేశాల్లో చట్టాలను పరిశీలించాల్సిందిగా మంత్రుల బృందం అధికారులకు సూచించింది. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ పోస్టు చేసే వారితో పాటు కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే హెబిచ్యువల్ అఫెండర్స్‌ను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. దీనిపై చర్చించేందుకు గూగుల్, మెటా, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ కంప్లయన్స్ ఆఫీసర్లను కూడా వచ్చే జీవోఎం సమావేశానికి రప్పించాలని సూచించారు.సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై చర్యలు తీసుకునేందుకు సెక్షన్-46 ఐటీ యాక్ట్ ప్రకారం రాష్ట్రస్థాయి అడ్జుడికేటింగ్ ఆఫీసర్ నియామకంపై నోటిఫికేషన్ విడుదల చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్రప్రభుత్వ అధీనంలోని సహయోగ్ పోర్టల్ ద్వారా కొన్ని కేసుల విషయంలో చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంప్యూటర్ రిలేటెడ్ ఎఫెండర్స్, సైబర్ లా ఎఫెండర్స్ కట్టడి, సైబర్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది.ఈ సమావేశంలో ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హోంమంత్రి వంగలపూడి అనిత, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, ఆకే రవికృష్ణ (ఐజీ, ఈగల్, ఇన్ చార్జ్, సైబర్ క్రైమ్), పి.కిరణ్ కుమార్ (జాయింట్ డైరెక్టర్, ఐ అండ్ పీఆర్), పి.జయరావు, చీఫ్ జనరల్ మేనేజర్ (సోషల్ మీడియా ఒ డిజిటల్ మీడియా, డిజిటల్ కార్పోరేషన్), ఒ.మధుసూదన (చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, ఐ ఒపీఆర్), ప్రాసిక్యూషన్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఈగల్(ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా అరికట్టినట్లు తెలిపారు. జీరో గంజాయి సాగు రాష్ట్రంగా ఏపీ మారింది. ఎన్ కార్డ్ ప్రణాళికతో పూర్తిగా అనసంధానించామని అన్నారు.

## మా అమ్మ పుట్టిన రోజు.. రెండు జిరాఫీలను అడాప్ట్ చేసుకుంటున్నా

చేసుకుంటున్నానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కూడా జంతు సంరక్షణకు కృషి చేయాలని పవన్ పిలుపునిచ్చారు.అయితే అంతకుముందు జూలోని పూల తోటలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌పై సీతాకోక చిలుకలు వాలుతూ చూపరులను ఆకట్టుకున్నాయి. ఇక పవన్ కల్యాణ్ అయితే సీతాకోక చిలుకల వాలడంపై సంతోషం వ్యక్తం చేశారు.తనను తాను జంతు ప్రేమికుడిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి నిరూపించుకున్నారు. అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తూ జంతు సంరక్షణపై తన అభిమతాన్ని చాటుకున్నారు.పవన్ కళ్యాణ్ ఈ రోజు విశాఖపట్నం పర్యటనలో ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలను సందర్శించారు.పర్యటనలో ఆయన జూ పార్క్‌లోని నూతన ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత నీటి ఏనుగులు, నల్ల ఎలుగుబంట్లు, పులులు, సింహాల ఎన్‌క్లోజర్లను సందర్శించి వాటి సంరక్షణ, ఆహారం, పేర్ల వివరాలను జూ క్యూరేటర్ నుండి తెలుసుకున్నారు. ఏనుగులు, జిరాఫీలకు స్వయంగా ఆహారం అందిస్తూ, జంతు సంక్షేమంపై తమ ప్రత్యేకత చూపించారు. సీతాకోక చిలుకలతో పవన్ ఒక చిన్నపిల్లాడిలా ఆడుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది.ఈ సందర్భంగా తన తల్లి అంజనా దేవి పుట్టినరోజు సందర్భంగా జూ పార్క్‌లోని రెండు జిరాఫీలను ఏడాదంతా దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. జిరాఫీల సంరక్షణకు కావలసిన మొత్తం ఖర్చును స్వయంగా భరిస్తానని ఆయన తెలిపారు.పవన్ కళ్యాణ్ జంతు సంరక్షణలో కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కంబాలకొండ ఎకో పార్క్‌లో నగర వనం ప్రారంభించి, చెక్క వంతెనపై కనోపీ వాక్ చేశారు. మార్గంలో మొక్కల వివరణలను అధికారులు వివరించారు. ఈ పర్యటన ద్వారా పర్యావరణ పరిరక్షణ, జంతు సంక్షేమం పై ప్రజల అవగాహన పెరుగుతుందని భావిస్తున్నారు.తన తల్లి అంజనాదేవి పుట్టినరోజు సందర్భంగా రెండు జిరాఫీలను దత్తత తీసుకున్న పవన్ కళ్యాణ్.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలతో పాటు, ప్రత్యేకించి ఉప్పాడ తీర ప్రాంత కోత నివారణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. ఢిల్లీలోని అమిత్ షా నివాసంలో సాయంత్రం 5 గంటల సమయంలో ఈ సమావేశం జరిగింది.ఉప్పాడ ప్రాంతంలో సముద్రపు కోతను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారంగా 'సీ ప్రొటెక్షన్ వాల్' (సముద్ర రక్షణ గోడ) నిర్మాణ ప్రతిపాదనపై పవన్ చర్చించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పురోగతిని ఆయన అమిత్ షాకు వివరించారు. కాకినాడ జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఈ ప్రతిపాదనను జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ టెక్నికల్ అడ్వైజరీ కమిటీకి సమర్పించింది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడం పట్ల పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. సుమారు రూ. 320-323 కోట్ల అంచనా వ్యయంతో ఈ రక్షణ గోడను నిర్మించనున్నారు.పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ పరిధిలోనే ఉప్పాడ ఉంది. అక్కడి ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సముద్రపు కోత సమస్యకు కేంద్రం సహకారంతో శాశ్వత పరిష్కారం కనుగొంటానని ఆయన గతంలో హామీ ఇచ్చారు. ఆ దిశగా ఈ భేటీ ముందడుగుగా కనిపిస్తోంది. సమావేశం ఫలప్రదంగా జరిగిందని పవన్ తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు అదనపు నిధులు మంజూరు

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాలపై కేబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. సమావేశం అనంతరం సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. డ్యామ్ నిర్మాణానికి అవసరమైన రాయిని సేకరించేందుకు రూ. 247 కోట్లు, లెఫ్ట్ సైడ్ కనెక్టివిటీలో నావిగేషన్ టన్నెల్ నిర్మాణం కోసం రూ. 4.49 కోట్ల అదనపు బడ్జెట్?కు కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. డ్యామ్ నిర్మాణానికి 71.63 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి అవసరం కాగా, గతంలో తవ్విన రాళ్లలో 50% మాత్రమే నాణ్యంగా ఉన్నాయని, అందువల్ల హిల్ నెం. 902 నుంచి కొత్తగా రాయిని వెలికితీయడానికి ఈ నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ పనులను మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ కు అప్పగించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద టిడ్కో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతుల కోసం హడ్కో నుంచి రూ. 4,450 కోట్ల రుణం పొందేందుకు ఏపీ టిడ్కోకు ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీని కేబినెట్ రాటిఫై చేసింది. గత ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రభుత్వం జూన్ నాటికి పెండింగ్ ఇళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి స్పష్టం చేశారు. కొత్తగా ఇళ్ల కోసం వచ్చిన 10 లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, 2029 నాటికి అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యమని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. అమరావతిలో భూసమీకరణలో భాగంగా ప్లాట్లు పొందిన రైతుల్లో వీధిపోటు, ఇతర వాస్తు సమస్యలు ఉన్న 112 మందికి వేరే ప్లాట్లు కేటాయించేందుకు సీఆర్‌డీఏ కమిషనర్?కు అధికారం ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ అవకాశం ఒరిజినల్ అలాటీలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది. అలాగే, రాజధాని ప్రాంతంలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే రూ. 5000 పెన్షన్?ను, వారి తల్లిదండ్రులు మరణిస్తే మైనర్ పిల్లలకు బదిలీ చేసేందుకు కూడా ఆమోదం లభించింది.విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించేందుకు ఏఐజీ (ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ) ఆసుపత్రి ఏర్పాటుకు ఎండాడలో 9.04 ఎకరాల భూమిని కేటాయించారు. ఎకరాకు రూ. 5 కోట్ల చొప్పున ఈ భూమిని కేటాయించినట్లు మంత్రి తెలిపారు.రిలయన్స్ ఇండస్ట్రీస్ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల కోసం అవసరమైన నేపియర్ గ్రాస్ పెంపకానికి భూములను కేటాయించారు. ప్రకాశం, అన్నమయ్య జిల్లాల్లో సుమారు 1544 ఎకరాలను ఎకరాకు రూ. 15,000 వార్షిక లీజు ప్రాతిపదికన కేటాయించారు.ఇక కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టుల వద్ద ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధికి అవసరమైన భూములను ఏపీ మారిటైమ్ బోర్డుకు బదలాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో మెగా టెక్స్‌టైల్ పార్క్ కోసం ఏపీఐఐసీకి 77.33 ఎకరాలను ఎకరాకు రూ. 7.5 లక్షల చొప్పున కేటాయించారు. దీంతోపాటు రాష్ట్రంలో మెగా సోలార్ ప్లాంట్ల నిర్మాణం కోసం అనంతపురం, అన్నమయ్య, నంద్యాల జిల్లాల్లో వేల ఎకరాల భూమిని లీజుకు ఇచ్చేందుకు కూడా మంత్రిమండలి అంగీకరించింది. పేదరికం నుంచి వచ్చి దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న జ్యోతికి ఇప్పటికే ప్రభుత్వం రూ. 76.25 లక్షల నగదు ప్రోత్సాహకాలు అందించిందని, భవిష్యత్తులో శిక్షణ కోసం కూడా ఆర్థిక సహాయం అందిస్తుందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.తిరుపతి లడ్డూ ప్రసాదం నాణ్యతపై వచ్చిన ఆరోపణల గురించి కేబినెట్?లో చర్చ జరిగిందని మంత్రి తెలిపారు.

## 'గీతం భూ కబ్జాపై పవన్ మాట్లాడాలి.. పచ్చ మీడియాకు కళ్లు లేవా?'

భూ కేటాయింపులు దేశంలోనే పెద్ద స్కాం. ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే రాష్ట్రం మీకు రాసి ఇచ్చినట్లు కాదు అని ఘాటు విమర్శలు చేశారు.విశాఖలోని గీతం యూనివర్సిటీ భూములను వైఎస్సార్‌సీపీ నేతలు పరిశీలించారు. రుషికొండ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి గీతం యూనివర్సిటీ వరకునేతల పాదయాత్రగా వెళ్లారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, రీజినల్ కోఆర్డినేటర్ కన్నబాబు, కేకే రాజు, మాజీ మంత్రి అమర్నాథ్ నియోజకవర్గ సమన్వయకర్తలు కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలంటూ నినాదాలు చేశారు. గీతం భూ కబ్జాపై సీబీఐ విచారణ వేయాలంటూ డిమాండ్ చేశారు.అనంతరం శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ..'చంద్రబాబు భూ దోపిడీని అడ్డుకోవడానికి గీతం యూనివర్సిటీకి వచ్చాము. చంద్రబాబు కుటుంబ సభ్యులు వేల కోట్ల భూ దోపిడీకి పాల్పడుతున్నారు. ఐదువేల కోట్ల భూమి ప్రభుత్వానికి చెందిందని గత వైఎస్సార్‌సీ ప్రభుత్వ హయాంలో హెచ్చరిక బోర్డులు పెట్టాం. ప్రభుత్వ భూమిలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటారా?. చంద్రబాబు లెజెండరీ అని రోజూ సొల్లు కబుర్లు చెబుతారు. భూ కబ్జాలు చేయడమేనా మీ లెజెండరీ. ఏబీఎన్, టీవీ-5, ఈనాడులకు భూ దోపిడీ కనిపించడం లేదా?. భూ కబ్జాపై నోరూ విప్పాల్సిన బాధ్యత పవన్ కల్యాణ్‌కు ఉంది. విశాఖలో ఉండి కూడా పవన్ గీతంపై ఎందుకు మాట్లాడలేదు?. గీతం భూ దోపిడీపై బీజేపీ, జనసేన మాట్లాడాలి. అవసరమైతే గీతం భూకబ్జా భూములను పరిశీలించడానికి వైఎస్ జగన్‌ను పిలుస్తాము. చంద్రబాబు భూ దోపిడీపై ప్రజలు ఆలోచన చేయాలి. భూ దోపిడీని రేపు కౌన్సిల్‌లో అడ్డుకుంటాం అని హెచ్చరించారు.మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ..'గీతం సంస్థకు భూమి కట్టబెట్టడంలో ప్రభుత్వం బరితెగించింది. భూములను ధారాదత్తం చేస్తే అడిగే వారు లేరని ఈ ప్రభుత్వం అనుకుంటుంది. మా ప్రభుత్వం టూరిజం భవనాలు కడితే తప్పుడు ప్రచారం చేశారు. ఇప్పుడు గీతం సంస్థకు 55 ఎకరాలు కట్టబెడుతుంది ప్రభుత్వం. గీతం భూ కబ్జాపై పవన్ కళ్యాణ్ స్టాండ్ ఏమిటి?. గతంలో ఇక్కడికి వచ్చి ఊగిపోయిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు?. పవన్ కళ్యాణ్ స్టాండ్ ఏమిటో ప్రజలకు చెప్పాలి. చంద్రబాబు ఏం తప్పు చేసినా మాట్లాడకుండా ఉండటమే మీ స్టాండా పవన్?. తిరుమల లడ్డు విషయం ఇప్పుడు పవన్ ఎందుకు మాట్లాడటం లేదు.జీవీఎంసీ అజెండా నుంచి గీతం భూముల అంశం తీసేయ్యాలి. లేదంటే జీవీఎంసీ కౌన్సిల్ జరగనివ్వం. విశాఖలో భూ కేటాయింపులు దేశంలోనే పెద్ద స్కాం. గీతం సంస్థ కబ్జా చేసి కేటాయించమని అడుగుతుంది. ఈ కబ్జాను అంగీకరించిన రోజే ఎంపీ తన పదవికి రాజీనామా చేయాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంటే రచ్చ చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో చంద్రబాబు టైటిలింగ్ యాక్ట్ నడుస్తోంది. ఎంపీ భరత్ మీద కేసు పెట్టాలి. ఈ ప్రాంతంలో ఉన్న భూములను కాపాడే బాధ్యత మేము తీసుకుంటాం అని వ్యాఖ్యానించారు.మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ..'రుషికొండ ప్రభుత్వ భవనాలపై తప్పుడు ప్రచారం చేశారు. గీతం కబ్జాపై ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. వేల కోట్లు విలువైన భూమి కబ్జా చేయడం ఎంతవరకు సమంజసం. గీతంలో డబ్బున్న వారు చదువుతారని ఎంపీ చెప్పారు. చంద్రబాబు రాజ్యంలో కబ్జా చేసిన వాడిదే భూమి అని చట్టం ఏమైనా చేశారా?. కూటమి జమానాలో భూ కబ్జాలపై పార్లమెంట్‌లో చర్చిస్తాం. గీతం కబ్జాపై కూటమి నేతలకు బాధ్యత లేదా?. ఈ భూమిని కాపాడేందుకు వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుంది' అని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు దేశంలో విమానయానం కొద్దిమందికే పరిమితం కాగా.. నేడు భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా ఎదిగిందని చెప్పారు. విమాన తయారీ, పైలట్ శిక్షణ, అడ్వాన్స్ ఎయిర్ మొబిలిటీ, విమాన లీజింగ్ రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని.. వీటిని పరిశ్రమల అధిపతులు, పెట్టుబడిదారులు ఉపయోగించుకోవాలని పిలుపు నిచ్చారు. మొత్తానికి భారత విమానయాన రంగానికి కోపైలట్‌గా ఉండాలని చెప్పారు. రాబోయే కాలంలో విమాన ప్రయాణాలకు డిమాండ్ భారీగా పెరిగి పెట్టుబడులకు విస్తృత అవకాశాలు దొరుకుతాయన్నారు. బుధవారం హైదరాబాద్? బేగంపేట విమానాశ్రయంలో ప్రారంభమైన 'వింగ్స్ ఇండియా--2026' కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మోదీ ప్రసంగించారు.

## 'జల్ జంగిల్ జమీన్' స్ఫూర్తితో అరకును అభివృద్ధి చేస్తాం

మంత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడారు. 'జల్ జంగిల్ జమీన్' స్ఫూర్తితో అరకును పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదామని పేర్కొన్నారు.స్వదేశీ దర్శన్ 2.0 ద్వారా రూ.29.88 కోట్లతో బొర్రా గుహలన్ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. అత్యాధునిక లైటింగ్, ఫ్లోరింగ్, ప్రాజెక్ట్ మ్యాపింగ్, సేఫ్టీ రెయిలింగ్స్, పార్కింగ్, విజిటర్స్ ఎమినిటీస్, రెస్టారెంట్స్, సావనీర్ షాప్స్, ఈవీ బగ్గీలు, పర్యాటక సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో అరకును అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. రూ. 42.30 కోట్లతో హరిత రిసార్ట్స్ ఆధునికీకరణ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అరకు హరిత యాత్రి నివాస్‌లో గదుల సంఖ్యను పెంచామని తెలిపారు. 40 నుంచి 60కి, మయూరి రిసార్ట్‌లో 65 నుంచి 98కి, ట్రైడ జంగిల్ బెల్స్‌లో 13 నుంచి 26కు గదుల సంఖ్యను పెంచామని స్పష్టం చేశారు.అరకు, పాడేరు, లంబసింగిలో 60 హోమ్ స్టేలను గుర్తించినట్లు తెలిపారు. స్థానికంగా జీవనోపాధి అవకాశాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. అరకు కాఫీ తోటలను పర్యాటకంతో అనుసంధానం చేసి గిరిజన రైతులకు మరింత లాభం చేకూర్చేలా 'కాఫీ ఎక్స్ పీరియన్స్ సెంటర్స్' ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికీ ఒక పర్యాటక ఉపాధి లక్ష్యంతో రాబోయే పదేళ్లలో ప్రతి ఇంట్లో కనీసం ఒకరికి పర్యాటక రంగంలో ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.అరకు కాఫీ తోటల ను పర్యాటకంతో అనుసంధానం చేసి గిరిజన రైతులకు మరింత లాభం చేకూర్చేలా 'కాఫీ ఎక్స్ పీరియన్స్ సెంటర్స్' ఏర్పాటు చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు.గుమ్మిడి సంధ్యారాణి తో కలిసి అరకు ఉత్సవ్ -2026లో ఆయన పాల్గొన్నారు. "ప్రతి కుటుంబానికి ఒక పర్యాటక ఉపాధి" లక్ష్యంతో రాబోయే పదేళ్లలో ప్రతి ఇంట్లో కనీసం ఒకరికి పర్యాటక రంగంలో ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. అరకు ఉత్సవం మన సంస్కృతిని కాపాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తుందని నమ్ముతున్నామని తెలిపారు. అరకు, పాడేరు, లంబసింగిలో 60 హోమ్ స్టేల గుర్తింపుతో పాటు స్థానిక జీవనోపాధి బలోపేతంకు చర్యలు తీసుకుంటామన్నారు. అరకు హరిత యాత్రి నివాస్‌లో 40 నుంచి 60కి, మయూరి రిసార్ట్‌లో 65 నుంచి 98కి, ట్రైడ జంగిల్ బెల్స్‌లో 13 నుంచి 26కు గదుల సంఖ్యను పెంచామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.ఏపీ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ సంకల్పమని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. "జల్-జంగిల్-జమీన్" స్ఫూర్తితో అరకును పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దామని చెప్పారు. స్వదేశీ దర్శన్ 2.0ద్వారా రూ.29.88 కోట్లతో బొర్రా గుహలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. అత్యాధునిక లైటింగ్, ఫ్లోరింగ్, ప్రాజెక్ట్ మ్యాపింగ్, సేఫ్టీ రేయిలింగ్స్, పార్కింగ్, విజిటర్స్ ఎమినిటీస్, రెస్టారెంట్స్, సావనీర్ షాప్స్, ఈవీ బగ్గీలు, పర్యాటక సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో అరకును అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ. 42.30 కోట్లతో హరిత రిసార్ట్స్‌ను ఆధునీకరిస్తామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.ఈసారి జాతరకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రామప్పకు మొట్టమొదటి యునెస్కో గుర్తింపు వచ్చేలా మోడీ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ నూతన కట్టడాలు చేపట్టడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తరపున అభినందిస్తున్నామని, ఇక్కడ ట్రైబల్ యూనివర్సిటీ వస్తే గిరిజన యువత అభివృద్ధికి మరింత దోహద పడతుందన్నాదని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రులకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ వినతి పత్రం సమర్పించారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు: టూ టౌన్ సీఐ యజాజుద్దీన్




**మహబూబ్ నగర్. జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు పోలీస్ కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసినట్లు టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యజాజుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో రౌడీషీటర్లు గానీ, ఇతర వ్యక్తులు గానీ శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అవసరమైతే కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టులు కూడా చేపడతామని హెచ్చరించారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి రౌడీషీటర్ నుంచి రూ.లక్ష విలువైన బాండ్‌ను అధికారుల ఎదుట బంధపత్రంగా తీసుకున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా నిర్వహించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రజలంతా సహకరించాలని సీఐ యజాజుద్దీన్ కోరారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

నామినేషన్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా పాటించాలి -- నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్



**మహబూబ్ నగర్. జనవరి 29. అఖండ భూమి న్యూస్ :** దేవరకద్ర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా గురువారం రెండవ రోజు జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి ఐపీఎస్ దేవరకద్ర మున్సిఫల్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు పూర్తిగా శాంతియుత, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడమే పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యం అని తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో ఉన్నదని, అలాగే నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి గుంపులు కూడరాదని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాల్లో ప్రవేశించే వ్యక్తుల సంఖ్య ఎన్నికల నిబంధనల ప్రకారం మాత్రమే ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు మరియు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిఫల్ కమిషనర్ నరేష్ బాబు, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, దేవరకద్ర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగన్నతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై టాస్క్‌ఫోర్స్ దాడులు

నాలుగు ట్రాక్టర్లు సీజ్



**వికారాబాద్, జనవరి 29 . (అఖండ భూమి న్యూస్ ):** జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతట్టి గ్రామంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ముందస్తు సమాచారం మేరకు చేపట్టిన ఈ దాడుల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించడంతో ట్రాక్టర్లను బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురు ట్రాక్టర్ డ్రైవర్లతో పాటు ఆయా వాహనాల యజమానులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలపై పోలీసుల ఉక్కుపాదం

కోడ్ ఉల్లంఘనలకు కఠిన చర్యలు తప్పవు -- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్. జనవరి 29. అఖండ భూమి న్యూస్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీలలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎన్నికల కోడ్)ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు. అక్రమంగా మద్యం విక్రయం, పంపిణీకి పూర్తిగా నిషేధం ఉంటుందని స్పష్టం చేశారు. అధికారుల లిఖితపూర్వక అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, మైక్ సెట్లు లేదా శబ్ద కాలుష్యం కలిగించే పరికరాల వినియోగం నిషిద్ధమని తెలిపారు. రూ.50,000 కంటే ఎక్కువ నగదు తరలింపునకు సరైన ఆధారాలు తప్పనిసరిగా చూపించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే సందేశాలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు ప్రచారం చేస్తే సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలు, గతంలో గొడవలు జరిగిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులు, నేర చరిత్ర కలిగినవారు, రౌడీ షీటర్లను ముందుగానే గుర్తించి తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు.

# నామినేషన్ దాఖలు చేసిన మొర్తాల...




**ఆలేరు జనవరి 29.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా మోర్తాల సునీత రమణ రెడ్డి గురువారం నాడు ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని అన్నారు. మరోమారు కౌన్సిలర్ గా అవకాశం కల్పిస్తే ఆదర్శ వార్డ్ గా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, నాయకులు తునికి గణేష్, రాపెల్లి విక్రమ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...



# ‘శివయ్య సేవ”లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

# ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ నల్లగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లికార్జున దేవస్థానంలో నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగ 25వ మహా పడిపూజ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఫిబ్రవరి 1న నల్లగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో నిర్వహించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ 25వ మహా పడిపూజ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అంతకముందు శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి వారికి ఎమ్మెల్యే ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ఆవరణలో మౌళిక వసతుల కల్పనపై పలు సమస్యలను ఎమ్మెల్యే కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భ్రమరాంబ మల్లికార్జున స్వామి కృపా కటాక్షాలు సంపూర్ణంగా భక్తులపై ఉండాలని, 25 సంవత్సరాల క్రితం కొంతమంది స్వాములతో గురుస్వామి, అలయ ధర్మకర్త దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఇక్కడ ప్రారంభమైన శివదీక్ష ఈ సంవత్సరం 108 స్వాముల దీక్షా తీసుకునేలా దేవాలయం అభివృద్ధి చెందిందని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం శివ స్వాములు, భక్తుల సౌకర్యార్థం నిర్మించనున్న వంటశాల, డైనింగ్ హాల్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు పెంటయ్య, యాదిలాల్, సురేష్ రెడ్డి, లవీర్ యాదవ్ , క్రిష్ణారెడ్డి, యాదమ్మ, రాజు, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, తారాసింగ్, బోయిని మహేష్, ప్రభుదాస్, ప్రసాద్, శివా నాయక్, గౌస్, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# “వేగం కాదు... ప్రాణం ముఖ్యం -- తస్మాత్ జాగ్రత్త”




- సంగం వెంకట పుల్లయ్య

మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్,

ఆర్‌టిఏ భద్రాచలం యూనిట్ కార్యాలయం




**భద్రాచలం, జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం నాడు రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయంలో వివిధ వాహనాల డ్రైవర్లకు, వాహనదారులకు, లెర్నింగ్ లైసెన్స్ మరియు డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులకు రోడ్డు భద్రతపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, చిన్న నిర్లక్ష్యం మరియు అతి వేగం కారణంగా పెద్ద ప్రమాదాలు జరిగి అనేక మంది విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల వేగం కన్నా ప్రాణమే అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, “వేగం కాదు -- ప్రాణం ముఖ్యం, తస్మాత్ జాగ్రత్త” అనే నినాదాన్ని ప్రతి డ్రైవర్ తన జీవితంలో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి రోడ్డు వినియోగదారు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వినియోగాన్ని తప్పనిసరి అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, నిద్ర మత్తులో వాహనం నడపడం, అధిక వేగం, తప్పు ఓవర్‌టేకింగ్ వంటి చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని స్పష్టంగా తెలిపారు. పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను గౌరవించి పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అలాగే రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను ఒక గంట (గోల్డెన్ అవర్)లోపు సమీప ఆసుపత్రికి తీసుకెళ్లడం లేదా 112 నంబర్‌కు ఫోన్ చేసి అంబులెన్స్ ఏర్పాటు చేయడం ద్వారా సంవత్సరానికి సుమారు 50,000 మంది వరకు ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి పోలీసుల నుంచిగానీ, ఇతరుల నుంచిగానీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని, గుడ్ సమారిటన్ చట్టం పూర్తి రక్షణ కల్పిస్తుందని స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి ఏఎంవీఐ, శివయ్య కానిస్టేబుల్, భీముడు తదితర సిబ్బంది, వాహనదారులు, డ్రైవర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# రైతు భరోసాను వెంటనే ఖాతాలలో జమ చేయాలి

యాసంగి వరి నాట్లు పూర్తి కావస్తున్న రైతాంగానికి అందని బరోసా...

హామీల అమలులో ప్రజా ప్రభుత్వం వైఫల్యం...

సిపిఎం మండల కార్యదర్శి వెంకట నర్సు...



**మోత్కూరు జనవరి 29.(అఖండభూమి న్యూస్):** యాసంగి వరి నాట్లు పూర్తి కావస్తున్న నేటి వరకు రైతాంగానికి పెట్టుబడి సహాయం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశానికి పార్టీ నాయకులు వెండి యాదగిరి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వెంటనే రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎకరానికి 10వేల రూపాయలు ఉన్న పెట్టుబడి సహాయాన్ని 15వేలకు పెంచుతామని రైతులకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుత యాసంగి వరి నాట్లు పూర్తి కావస్తున్న నేటికి రైతు భరోసా పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. రైతులు అప్పులు తెచ్చి పంటలకోసం పెట్టుబడులు పెట్టారని చెప్పారు. ప్రభుత్వ సహాయం రైతులు ఎదురుచూస్తున్నారని అన్నారు. గత వర్షాకాలంలో అధిక వర్షాలతో వరి, పత్తి, ఇతర పంటలు సరైన దిగుబడులు రాక రైతాంగానికి తీరని నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు పెట్టిన పెట్టుబడి రాక రైతాంగం అప్పుల పాలై, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే రైతు భరోసా పథకం డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులను సమీకరించి, సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, నాయకులు చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు....

# కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం.. ప్రముఖ నేత సహా 15 మంది మృతి

మృతుల్లో ప్రముఖ మానవ హక్కుల నేత డియోజెనెస్ క్వింటెరో..

టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఎయిర్ కంట్రోల్‌తో సంబంధాలు కట్..

ప్రమాదంలో ఎవరూ బతకలేదని అధికారికంగా ప్రకటన..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. దేశ ఈశాన్య ప్రాంతంలోని నార్టే డి సెంటాండర్ ప్రావిన్స్‌లో ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ సటెనాకు చెందిన ఒక చిన్న విమానం బుధవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న ఇద్దరు సిబ్బంది, 13 మంది ప్రయాణికులతో సహా మొత్తం 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ప్రముఖ రాజకీయ నాయకుడు, మానవ హక్కుల కార్యకర్త డియోజెనెస్ క్వింటెరో కూడా ఉండటంతో దేశవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. హెచ్ కె 4709 రిజిస్ట్రేషన్ నంబర్ గల ఈ విమానం, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:42 గంటలకు కుకుటా విమానాశ్రయం నుంచి ఒకాన్యాకు బయలుదేరింది. 40 నిమిషాల ఈ ప్రయాణం ప్రారంభమైన కొద్దిసేపటికే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో విమానానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అప్రమత్తమైన అధికారులు కురాసికా అనే మారుమూల గ్రామీణ ప్రాంతంలో విమానం కూలిపోయినట్లు గుర్తించారు. వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. విమానం ఉన్న ప్రదేశాన్ని గుర్తించిన తర్వాత అందులో ఎవరూ ప్రాణాలతో మిగిలిలేరని అధికారులు ధ్రువీకరించినట్లు కొలంబియా రవాణా మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ విషాద ఘటనపై కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “ఈ మరణాలు నన్ను తీవ్రంగా కలచివేశాయి. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను” అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం అధికారులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# రైల్వే టికెట్ రద్దు చేసుకుంటే..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 29 (అఖండ భూమి న్యూస్);** ఖరారైన రైల్వే టికెట్ రిజర్వేషన్ రద్దు చేసుకుంటే ఏ నిబంధనలు వర్తిస్తాయో మీకు తెలుసా..? రైలు బయలుదేరే సమయానికి 48 గంటల ముందు టికెట్‌ను రద్దు చేసుకుంటే (కనీస రద్దు ఛార్జీ) ఫస్ట్ ఏసీ, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌కు రూ.240, ఏసీ సెకండ్ క్లాస్‌కు రూ 200, థర్డ్ ఏసీ, ఏసీ ఛైర్‌కార్, థర్డ్ ఏసీ ఎకానమి రూ.180, స్లీపర్ క్లాస్ రూ.120, సెకండ్ క్లాస్ సిట్టింగ్‌కు రూ.60 డబ్బులను మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని వెనక్కి ఇస్తారు.

# అమ్మవారిని దర్శించుకున్న బిక్షమయ్య



**రాజపేట జనవరి 29.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలో గల (చిన్న మేడారం) సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ అమ్మవార్ల గద్దెలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవార్ల అనుగ్రహంతో ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అమ్మవార్ల భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తా

బిఆర్ఎస్ అభ్యర్థి హామీ...



**ఆలేరు జనవరి 29.(అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో 4వ వార్డు నుండి బోర్స్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న నాకు వార్డు ప్రజలు ఆశీర్వదించి, ఓట్లువేసి గెలిపిస్తే వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని బీజాని కళ్యాణి మధు హామీ ఇచ్చారు. గురువారం నాడు ఆమె పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం వార్డు ప్రజలతో కలిసి జీవిస్తున్న నాకు వార్డులోని సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందని అన్నారు. తనను కౌన్సిలర్గా గెలిపిస్తే వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు కొలుపుల హరినాథ్, వార్డు అధ్యక్షులు సీసా సత్తయ్య, కుతాటి అంజన్ కుమార్, బెదరకోట దుర్గేశ్, ఆడెపు బాలస్వామి, ఎండి ఫయాజ్, దుడుక గణేష్, చిట్టిమిల్ల వెంకటేష్, పుట్ట సురేష్, తదితరులు పాల్గొన్నారు....

# వృద్ధాప్యంలోకి తెలుగు రాష్ట్రాలు ఆర్బీఐ లెక్కలు షాకింగ్..!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా విడుదల చేసిన 'స్టేట్ ఫైనాన్సెస్: ఏ స్టడీ ఆఫ్ బడ్జెట్స్ 2025-26' నివేదిక తెలుగు రాష్ట్రాల భవిష్యత్తుపై ఆందోళనకరమైన నిజాలను బయటపెట్టింది. ముఖ్యంగా దేశంలోనే అత్యంత యువ రాష్ట్రాలుగా పేరున్న తెలుగు రాష్ట్రాలు వేగంగా వృద్ధాప్యం వైపు అడుగులు వేస్తోందని ఆర్‌బీఐ హెచ్చరించింది.



**పదేళ్లలో వృద్ధ రాష్ట్రంగా తెలంగాణ**

భారతదేశ డెమొగ్రాఫిక్ డివిడెండ్ అంటే యువ జనాభా శక్తి గురించి మనం గర్వంగా చెప్పుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. తాజాగా ఆర్‌బీఐ వెల్లడించిన గణాంకాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రం మరో పదేళ్లలో ఏజింగ్ స్టేట్ జాబితాలోకి చేరనుంది. 2016లో రాష్ట్రంలో 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్య కేవలం 10.1 శాతంగా ఉండగా, 2026 నాటికి అది 12.5 శాతానికి చేరింది. ఇదే వేగం కొనసాగితే 2036 నాటికి రాష్ట్ర జనాభాలో 17.1 శాతం మంది వృద్ధులే ఉంటారని ఆర్‌బీఐ విశ్లేషించింది. అంటే, ప్రతి ఆరుగురిలో ఒకరు వయోధికులు ఉండబోతున్నారు.

**పెరగనున్న పెన్షన్లు.. తగ్గనున్న శ్రామిక శక్తి**

ఈ మార్పు వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడనుంది. ప్రస్తుతం పనిచేసే ప్రతి 100 మందిపై ఆధారపడే వృద్ధుల సంఖ్య 16గా ఉంటే, 2036 నాటికి అది 26కు పెరుగుతుంది. దీనివల్ల ప్రభుత్వంపై పెన్షన్ల భారం, ఆరోగ్య రక్షణ ఖర్చులు భారీగా పెరుగుతాయి. మరోవైపు, పనిచేసే వయసున్న జనాభా తగ్గిపోవడం వల్ల పన్ను వసూళ్లు మందగించే ప్రమాదం ఉంది. తెలంగాణలో సంతానోత్పత్తి రేటు 1.5 కి పడిపోవడం ఈ పరిస్థితికి ప్రధాన కారణం. ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 శాతం కంటే చాలా తక్కువ.

**ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మరీ దారుణం**

తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో మరింత వేగంగా ముసలితనంలోకి జారుకుంటోంది. 2036 నాటికి దేశంలో అత్యధిక వృద్ధులున్న రాష్ట్రాల్లో ఏపీ 4వ స్థానంలో, తెలంగాణ 7వ స్థానంలో నిలవనున్నాయి. కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఈ దశకు చేరుకోగా, ఇప్పుడు తెలుగు రాష్ట్రాలు కూడా అదే బాటలో ఉన్నాయి. యువత సంఖ్య తగ్గుతుండటం వల్ల భవిష్యత్తులో సామాజిక, ఆర్థిక సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**సమయం మించిపోతోంది.. ఇకనైనా మేల్కొంటారా?**

తెలుగు రాష్ట్రాలు డెమొగ్రాఫిక్ డివిడెండ్ ను వాడుకోవడానికి ఈ దశాబ్దమే చివరి అవకాశమని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. యువతకు సరైన నైపుణ్య శిక్షణ , ఉపాధి కల్పన, ఉత్పాదకత పెంచే సంస్కరణలు చేపట్టడంలో ఆలస్యం జరిగితే.. భవిష్యత్తులో పెరగనున్న వృద్ధ జనాభా అవసరాలను తీర్చడం ప్రభుత్వానికి పెను భారంగా మారుతుంది.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి: 29 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. నామపత్రాల స్వీకరణ నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేశారా, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామపత్రాలు తెలుగు, ఆంగ్లం, హిందీ భాషలలో అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఆర్మూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో పలు లోపాలను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏవైనా సందేహాలు ఉంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, అనవసర తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా రీపోలింగ్ కు అవకాశం కల్పిస్తే, సంబంధిత మున్సిపల్ కమిషనర్లను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియలో నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ, జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. చివరి రోజైన శుక్రవారం అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశాలు ఉన్నందున, ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా అప్రమత్తతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు, అన్ని పార్టీల వారు ఎన్నికల నియమావళిని తు.చ తప్పక పాటించాలని అన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులుగా,నామినేషన్లు దాఖలు చేస్తున్న వారు నిర్ణీత గడువు లోపు బీ.ఫారం సమర్పించాలని, లేని పక్షంలో వారిని స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ కమిషనర్లు ఉమా మహేశ్వర్, గంగాధర్,స్థానిక అధికారులు ఉన్నారు.

# కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తాం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

60 డివిజన్ లలో 50 స్థానాలకు పైగా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక

మేయర్ డిప్యూటీ మేయర్ ఎంపిక అధిష్టానం నిర్ణయం



**మహబూబ్ నగర్. జనవరి 29. (అఖండ భూమి న్యూస్) :** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోందని, 60 డివిజన్లలో 50కి పైగా స్థానాలు గెలుచుకొని కార్పొరేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కికానుకగా ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ---ఈ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రమే కాదని, మహబూబ్‌నగర్ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తోందని, అందుకే రాబోయే మూడు సంవత్సరాలతో పాటు మరో ఐదు సంవత్సరాలు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 75 సంవత్సరాల చరిత్రలో ఎవరూ చేయలేని అభివృద్ధి, పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకున్న అభివృద్ధి మహబూబ్‌నగర్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను భవిష్యత్ జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని 603 కోట్ల రూపాయలతో నిర్మించేందుకు ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి శంకుస్థాపన చేయడం చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. అలాగే విజన్--2047ను లక్ష్యంగా పెట్టుకొని 220 కోట్ల రూపాయలతో శాశ్వతంగా తాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు కూడా ముఖ్యమంత్రి స్వయంగా శంకుస్థాపన చేయడం మహబూబ్‌నగర్ ప్రజల అదృష్టమని అన్నారు. విద్య, మౌలిక సదుపాయాలకు పెద్దపీట మహబూబ్‌నగర్‌కు ఐఐఐటీ కళాశాల కేటాయించడం ద్వారా ఈ ప్రాంతాన్ని విద్యా హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, 600 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఈ కళాశాల కోసం తొలి దశలోనే 200 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. నగరంలో 150 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, షెడ్లు, పార్కులు, వీధి లైటింగ్ వంటి అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, అడిగిన ప్రతిదీ మహబూబ్‌నగర్ ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వం ఇది అని ఆయన అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎవరి జోక్యం ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా మూడు సర్వేలు నిర్వహిస్తుందని, తాను వ్యక్తిగతంగా మరో రెండు సర్వేలు చేయిస్తానని తెలిపారు. ప్రజల్లో విశ్వసనీయత, పార్టీపై నిబద్ధత, గెలుపు అవకాశాలను పరిగణనలోకి తీసుకునే అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వారినే పరిగణనలోకి తీసుకుంటామని, స్వతంత్రంగా నామినేషన్ వేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించబోమని స్పష్టం చేశారు. పార్టీ లైన్ అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎంపికపై తాను సూచన మాత్రమే చేయగలనని, తుది నిర్ణయం పీసీసీ, ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రులు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటారని తెలిపారు. ఎవరూ ఊహాగానాలతో వార్తలు రాయకూడదని ఆయన మీడియాను కోరారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ నాయకత్వంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం 8 కమిటీలను ఏర్పాటు చేసి, ఒక కుటుంబంలా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేస్తామని చెప్పారు. మహబూబ్‌నగర్ భవిష్యత్తును, తలరాతను మార్చే బాధ్యతతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, అమరేందర్ రాజు, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ బెల్ట్ ప్రదానం చేసిన రూరల్ సీఐ గాంధీ నాయక్



**మహబూబ్ నగర్. జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా రూరల్ పోలీస్ పరిధిలోని ఓ విద్యార్థికి బ్లాక్ బెల్ట్‌ను రూరల్ సీఐ గాంధీ నాయక్ ఘనంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యతో పాటు క్రీడలు, ఆత్మరక్షణ విద్యలోనూ విద్యార్థులు ముందుండాలని సూచించారు. కరాటే వంటి యుద్ధకళలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా నేటి సమాజ పరిస్థితుల్లో స్వీయ రక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. బ్లాక్ బెల్ట్ సాధించడం కఠినమైన సాధనతోనే సాధ్యమని, విద్యార్థి సాధించిన ఈ విజయాన్ని ఇతరులు ఆదర్శంగా తీసుకోవాలని సీఐ గాంధీ నాయక్ అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## ఓదార్పుకన్నా సాయం గొప్పది.. భీమ్ ఆర్థిక భరోసాతో అండగా నిలిచిన అంబేద్కర్ యువజన సంఘం



**గండీడ్. జనవరి 29. అఖండ భూమి న్యూస్ :** కొంరెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో యువకులు నిర్వహిస్తున్న భీమ్ ఆర్థిక భరోసా కార్యక్రమం మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ పెల్కల మైసయ్య గారు మృతి చెందడం గ్రామానికి, ముఖ్యంగా వారి కుటుంబానికి తీరని లోటుగా మారింది. ఈ విషాద ఘటనతో శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన అంబేద్కర్ ఆదర్శ యువజన సంఘం సభ్యులు, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, "ఈ కష్ట సమయంలో మేము మీతో ఉన్నాము" అని భరోసా ఇచ్చారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇలాంటి సహాయ కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామస్తులు ప్రశంసించారు.

## సీఎం కప్ క్రీడాలను ప్రారంభించిన పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 29 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గ్రామాల క్రీడాకారులు సీఎం కప్ కోసం క్రీడలను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజులు గురువారం ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ గ్రామీణ స్థాయి నుండి మండల ,జిల్లా ,రాష్ట్ర, జాతీయ జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువులతోపాటు క్రీడల్లో రాణించి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, దోమకొండ సబ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, అనంతరెడ్డి, సీతారాం మధు ముదిరాజ్,కదిరి గోపాల్ రెడ్డి, తీగల తిరుమల గౌడ్, ఆశ బోయిన శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్స్ అనిల్, సాయి, మౌర్య, ప్రజాప్రతినిధులు, విద్యార్థి క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం నాణ్యమైన విద్య తప్పనిసరి

రాజు నాయక్ తండా సర్పంచ్ రాము నాయక్ స్పష్టం





**కోయిల్‌కొండ, జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత అందరిదని రాజు నాయక్ తండా గ్రామ సర్పంచ్ రాము నాయక్ అన్నారు. గురువారం ఆయన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ పరిశీలించారు. ప్రతిరోజూ విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనం నాణ్యతతో, పరిశుభ్రతతో ఉండాలని సూచించారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణను పూర్తిగా పరిశీలించిన సర్పంచ్, పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా నాయకురాలిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య...



**రాజపేట జనవరి 29.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి పితృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ గురువారం నాడు బాలలక్ష్మి నివాసానికి వెళ్లి, పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## నామినేషన్ దాఖలు చేసిన సునీత



**ఆలేరు జనవరి 29.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు ఎన్నికల అధికారి, తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, దూడల వెంకటేష్ కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వార్డును అభివృద్ధి చేందుకు అహర్నిషల్ కృషి చేశానని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## ఇంటింటి ప్రచారంతో 10వ వార్డులో కాంగ్రెస్ దూకుడు

ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించిన అర్ధ సుధాకర్ రెడ్డి





**వికారాబాద్. జనవరి 29. అఖండ భూమి న్యూస్ :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి, వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరిపల్లి వార్డులో పర్యటించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 10వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో తనను గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. అలాగే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో మాట్లాడి వార్డు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో రెడ్యానాయక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 40వ వార్డు కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిగా సీబీ శ్రీపూజిత నామినేషన్



**మహబూబ్‌నగర్. జనవరి 29. (అఖండ భూమి న్యూస్) :** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 40వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సీబీ శ్రీపూజిత గురువారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్తో కలిసి ఆమె కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకొని ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీపూజిత మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక దృష్టి ఉందన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, వీధిదీపాల ఏర్పాటు వంటి సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, యువత, పేద వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నగరానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. అదే విధంగా ప్రజాపాలనలో పారదర్శకతను పాటిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. 40వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల ఆశీర్వాదం అవసరమని కోరారు. నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై అభ్యర్థికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినోద్, ప్రవీణ్ కుమార్, శ్యామ్, డానియల్, సురేష్, మోహన్, శోభన్, తేజ, జయసూర్య, చింటూ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం






**మహబూబ్‌నగర్. జనవరి 29. (అఖండ భూమి న్యూస్ ) :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని రూమ్ నెం.120లో ఏర్పాటు చేసిన లిమీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)లిను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా కోసం కల్పించిన సదుపాయాలు, ఎంసిఎంసి విధుల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ఎంసిఎంసి సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంసిఎంసి ద్వారా చెల్లింపు వార్తల గుర్తింపు, ప్రచార ప్రకటనలకు సంబంధించిన ఎన్నికల వ్యయం లెక్కింపు సక్రమంగా చేపట్టాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను నిరంతరం గమనిస్తూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన సందర్భాల్లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు మీడియా సహకారం కీలకమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ పి.శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## వాసుదేవ రెడ్డి పై దాడిని ఖండిస్తున్నాం...

వి హెచ్ పి ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ గౌడ్..



**భువనగిరి.జనవరి 29.( అఖండ భూమి న్యూస్):** బుధవారం 28. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో మాజీ రాజ్యసభ సభ్యుడు జె.సంతోష్ కుమార్ సీట్ విచారణ సందర్భంగా బయట మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి సమాధానం చెప్తుండగా అత్యుత్సాహం ప్రదర్శించి వాసుదేవ రెడ్డిని తోసివేసి దాడికి పాల్పడిన పోలీసులపై దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్ గౌడ్ డిమాండ్ చేశారు గురువారం విలేకరుల సమావేశంలోఅయన మాట్లాడుతూ దివ్యాంగుడైన వాసుదేవా రెడ్డి పట్ల పోలీసులు కర్కషంగా ప్రవర్తించిన తీరు వికలాంగుల హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తున్నాం. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సమాజంలో దివ్యాంగులకు రక్షణ కరువైందని ఆయన అన్నారు..

# జన విజ్ఞాన వేదిక

వక్త కార్యక్రమం గోడ పత్రిక పాంప్లేట్

మార్కాపురం జిల్లా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ అశోక్ నాయక్

మార్కాపురం జిల్లా బ్యూరో ఇంచార్జి.



**ప్రకాశం( మార్కాపురం) జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్కాపురం మండలం లో గ్రాను (దీశీఎం) స్కూల్ - మార్కాపురం లో వక్త కార్యక్రమం గోడ పత్రిక మరియు పాంప్లేట్ ను హెడ్ మాస్టర్ చంద్ర శేఖర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందానికి అందజేయడం జరిగింది. అందులోని భాగంగా ఇంచార్జి గా శివాజీ నాయక్ ని నియమించడం జరిగింది. ఇది జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష మరియు జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి డా!! కె టి సి పాపారాయుడు మరియు జన విజ్ఞాన వేదిక మార్కాపురం జిల్లా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ అశోక్ నాయక్ అధ్యక్షతన జరిగింది.

## తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఐటీ, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా పార్లమెంట్ సెక్రటరీ.. సగినేలా. రమణ



**నందికొట్కూరు జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల శిక్షణ తరగతులు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఐటీ శాఖ,విద్యాశాఖ మంత్రివర్యులు నారా.లోకేష్ ను తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ సెక్రటరీ సగినేలా.రమణ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని, కార్యకర్తల కోసం ఎప్పుడూ ఆలోచన చేస్తుందని, కార్యకర్తలను ఎప్పుడు గుర్తిస్తుందని అని అన్నారు. ఎందుకంటే గత ఎన్నికల్లో నేను తెలుగుదేశం పార్టీకి చేసిన సేవ పార్టీ గుర్తించి ఒక సామాన్య కార్యకర్తను నన్ను తెలుగుదేశం పార్టీ గుర్తించి నంద్యాల జిల్లా సెక్రెటరీగా నియమించడం జరిగిందని.కావున ఏపీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడుగారికి,జాతీయ ప్రధాన కార్యదర్శి,ఐటి,విద్యాశాఖ మంత్రిలు నారా.లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సామాన్య కార్యకర్తకు పదవులు రావాలి అంటే కేవలం ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు.కావున రానున్న మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్, ఎన్నికలలో నేను మరింతగా కష్టపడి పని చేస్తాను అన్నారు. తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరితరెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మండ్రా. శివానందరెడ్డి, మరియు నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త.జయసూర్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంతో పార్టీని మరింతగా ముందుకు తీసుకొని పోయి పార్టీని గెలిపిస్తాము అని ధీమా వ్యక్తం చేశారు.

## కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కొత్త చట్టాన్ని రద్దు చేయాలి.?..

వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు.. ఏ. రాజు



**నందికొట్కూరు జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేయాలని శాతనకోట గ్రామంలో ఉపాధి కూలీలతో కలిసి వాల్ పోస్టర్లు, కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ఏ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ఎత్తివేయాలని ఉద్దేశంతో గాంధీ పేరును తొలగించి రాంజీ పేరు పెట్టడం దుర్మార్గమని ఆయన ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు ఉపాధి కూలీల ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.30వ తేదీ నందికొట్కూరు గాంధీ విగ్రహం దగ్గర ప్రతిజ్ఞ కార్యక్రమం ఉందని ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు మేటీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు శేసిరెడ్డి, మైమున్, ఈశ్వరమ్మ, లక్ష్మీదేవి, పద్మావతి, గుండెనాయక్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు పట్టణ ప్రజలకు ఆహ్వానం



**కోడుమూరు జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి చిరునాల తిరుణాల సందర్భంగా 01-02-2026 ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగరత్న డిప్యూటీ ఎంపిడిఓ మంజుల గారి అద్వర్యంశ్రీశీ అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకొల్లడం జరుగుతుంది కావున గ్రామ ప్రజలు పెద్దలు అన్ని రాజకీయ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవలసిందిగా గ్రామ సర్పంచు బి భాగరత్న హృదయపూర్వకంగా ఆహ్వానిస్తుంది

## రంపచోడవరం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా భీష్మ ఏకాదశి ప్రత్యేక పూజలు





**రంపచోడవరం,జనవరి 29;(అఖండ భూమి న్యూస్)**పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం పట్టణంలోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక ఉన్న నారాయణగిరి ద్వారకా తిరుమల దేవస్థానం దత్తత ఆలయమైన రంప శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి పర్వదినాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్, ఆలయ ఈఓ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు అద్దంకి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారికి అభిషేకాలు, విశేష అలంకరణ, ప్రత్యేక హారతులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. పర్వదినాన్ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తుల రాకతో ఆలయం కళకళలాడింది. అలాగే ఈ శుభదినాన్ని పురస్కరించుకుని శ్రీ రాధాగణేష్ సత్సంగ సభ్యులు, ధర్మ ప్రచార భక్త మండలి సభ్యులు, స్థానిక భక్తులు కలిసి విష్ణు సహస్రనామ పారాయణం, గోవింద నామస్మరణ, లలితా సహస్రనామ పఠనం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలు భక్తుల్లో భక్తి భావాన్ని మరింత పెంపొందించాయి. భీష్మ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక పూజలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాయని ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వెంకటరామారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉత్తమ సేవాపురస్కారం అవార్డు అందుకున్న అధికారులకు సన్మానం.



**యర్రగొండపాలెం, మార్కాపురం జిల్లా బ్యూరో ఇంచార్జి జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కార అవార్డు లు అందుకున్న ఎంఈఓ పి ఆంజనేయులు మరియు సీఆర్ఎంటి టీ కోటేశ్వరరావులను గురువారంనాడు మండల విద్యాశాఖ కార్యాలయం నందు ఏపీజెఎసి రాష్ట్ర వర్క్ చార్జెడ్ వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

ఏ.ఐ.టీ.యూ.సీ.. డిమాండ్...

ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త బంద్ జయప్రదం

చేయాలని కోరుతూ జీపు జాతర నిర్వహించిన..

ఏ.ఐ.టి.యు.సి నంద్యాల జిల్లా అధ్యక్షులు వి.రఘురామ్మూర్తి...



**నందికొట్కూరు జనవరి 29 (అఖండ భూమి న్యూస్):**కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం 29 చట్టాలను తుంగలో తొక్కి,నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టిందన్నారు.నాలుగు లేబర్ కోడ్ ల కారణంగా కార్మికుల హక్కులను హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను అన్ని కార్మిక సంఘాల సహకారంతో నిర్వహిస్తున్నామని,దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఏ.ఐ.టి.యు.సి నంద్యాల జిల్లా అధ్యక్షుడు వి. రఘురామ్మూర్తి ఆధ్వర్యంలో గురువారం నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదెల,బిజినవేముల, బ్రాహ్మణకొట్కూరు, దామగట్ల గ్రామాల్లో జీపు జాతర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆయా ప్రభుత్వ రంగ సంస్థల్లో 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని,అదేవిధంగా కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు సమాన పనికి సమాన వేతనాన్ని అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అసంఘటిత రంగ కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి కూలీలకు రెండు వందల రోజుల పని దినాలను కల్పించాలని,అదేవిధంగా ఉపాధి వేతనాన్ని రోజుకు రూ600 చెల్లించాలన్నారు.స్కీమ్ వర్కర్స్ కి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నెలకు 26వేల వేతనం మంజూరు చేయాలని.ఈ.ఎస్.ఐ,పి.ఎఫ్,గ్రాట్యూటి,రిటైర్మెంట్ బెనిఫిట్ అందజేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు కార్మికుల సంక్షేమ బోర్డును పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు.కార్మిక కర్షక వర్గాల ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేలా ఉద్యమించాల్సిన ఆవశ్యకతను వివరించారు.డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టీ.యూ.సీ తాలూకా నాయకులు హంద్రీనీవా శ్రీనివాసులు, మౌలాలి,అబ్దుల్ రహిమాన్, ప్రతాప్,రఫీ,ఇబ్రహీం, పోచయ్య,దేవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి పంట వేసిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇవ్వాలి

పంట వేయకుండా బోగస్ పేర్లతో జాబితా తయారు

చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.....

సిపిఎం మండల కార్యదర్శి బి వీరశేఖర్



**దేవనకొండ జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండలంలో ఉల్లి పంటను బోరు బావులు,బావులు మరియు హంద్రీ నీవా కాలువ కింద విస్తారంగా ఉల్లి పంట సాగు చేశారనీ అయితే ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం మండలంలో నిజమైన ఉల్లి రైతులకు కాకుండా రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు బోగస్ లిస్టు జాబితా తయారుచేసి వారికి పరిహారం వచ్చే విధంగా చేశారని ఉల్లిపంట వేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందని అదేవిధంగా ప్రజాధనాన్ని దుర్వినియం చేసి అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇస్తూ సిపిఎం దేవనకొండ మండల కార్యదర్శి బి వీరశేఖర్ డిమాండ్ చేశారు... గురువారం నాడు కర్నూల్ కలెక్టర్ కార్యాలయం నందు మండలంలోని ఉల్లి రైతుల తో కలిసి సిపిఎం మండల కార్యదర్శి బి. వీరశేఖర్ కలెక్టర్ ని కలిశారు ఈ సందర్భంగా వీర శేఖర్ మాట్లాడుతూ ఉల్లి పంట కు మార్కెట్ లో గిట్టుబాటు ధర లేనందున ప్రభుత్వం ఉల్లి రైతుల ను ఆదుకునేందుకు ఉల్లి పంట కు హెక్టార్ కు 50 వేల పరిహారం ప్రకటించిందని, ఉల్లి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారంలో భారీ అవకతవకలకు రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్పడ్డారని పేర్కొన్నారు,అదేవిధంగా నిజమైన ఉల్లి రైతులకు పరిహారం రాకుండా, ఇవ్వకుండా అధికారులు రైతులను బలి చేశారు మండలంలోని గుడిమెరాళ్ల, బేతపల్లి, చెలమే చెలిమెల, కోటకొండ, బండపల్లి,గుండ్లకొండ తదితర గ్రామాల లో రెవెన్యూ ,వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం మూలంగా ప్రభుత్వం ఎకరాకు 50 వేలు ప్రకటించిన పరిహారం రైతులుకు అందలేదు రెవెన్యూ ,వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులకు తీవ్ర నష్టం జరిగింది ఉల్లి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి ఆరుగాలం కష్టించి ఎకరాకు లక్ష రూపాయలు దాకా పెట్టుబడులు పెట్టి సరైన గిట్టుబాటు ధర లేక పొలాల్లోని చాలామంది రైతులు ఉల్లి పంటను వదిలిపెట్టారని ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఉల్లి రైతుల కష్టాలు తెలుసుకొని ఎకరుకు 50 వేల పరిహారం ప్రకటించగా దానిని నిజమైన రైతులకు కాకుండా అనర్హులకు క్షేత్రస్థాయి అధికారులు మళ్లించారని విమర్శించారు మండలంలోని పలు గ్రామాల్లో నిజంగా ఉల్లి వేసిన రైతుల పంట నమోదు చేయకుండా రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని దానివలన తీవ్రంగా సంబంధిత రైతుల నష్టపోయారు ఇదే సందర్భంలో ఉల్లి వేయకుండా అధికారుల అక్రమాల తో చాలామంది ఉల్లి రైతులుగా నమోదు చేసుకుని ప్రభుత్వ పరిహారం పొందారని దీనిపై సమగ్ర సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు వారు తీసుకున్న మొత్తాన్ని రికవరీ చేయాలని విజ్ఞప్తి చేశారు ...నిజమైన రైతులను గుర్తించి వారికి పరిహారం ఇవ్వాలని కోరారు గ్రామీణ ప్రాంతాలలో రెవిన్యూ వ్యవసాయ శాఖ అధికారులు విచ్చలవిడి అవినీతి వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతన్నకు ,ప్రజలకు అందడం లేదు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే క్షేత్రస్థాయి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ప్రకటించిన పరిహారంలో జరిగిన అవకతవకలు అక్రమాలపై సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులు శిక్షించాలని ప్రజాధనాన్ని కాపాడాలని వారు పేర్కొన్నారు.. అదేవిధంగా వారిపై క్రిమినల్ కేసులు పెట్టి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో వకీలు రంగన్న, ప్రకాష్ రెడ్డి, హనుమంతు, కృష్ణరెడ్డి ,సురేంద్ర బాబు, మల్లి, భాస్కర్,జయుడు, వంశీ, శెట్టి గోపాల్ ,సోమలింగ,షేక్ మొహమ్మద్ బాషా గజ్జెలు శ్రీనివాసులు,బోయ కిష్టన్న కౌలుట్లయ్య , ఆంజనేయ రంగడు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీ.సీ పెత్తందారులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- బాధిత దళితులకు న్యాయం చేయాలి.?

- దళితులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి.?



**నందికొట్కూరు జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** దళితులను కులం పేరుతో దూషించడమే కాకుండా వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన బీసీ కులానికి చెందిన పెట్టాందారులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని.? మాలమహానాడు ఆత్మకూరు తాలూకా కమిటీ నాయకులు ప్రాతకోట.రమేష్, కే.వీ.పీ.ఎస్ జిల్లా కమిటీ సభ్యులు నక్క.సంపత్ కుమార్ లు డిమాండ్ చేశారు. ఈమేరకు నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని జానాలగూడెం గ్రామానికి చెందిన బాధిత దళితులకు న్యాయం చేయాలని కోరుతూ మాలమహానాడు,కే.వీ.పీ.ఎస్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలోని ఎస్సీ కమిషన్ కార్యాలయ సూపరింటెండెంట్ వాసుకు ఫిర్యాదు చేసి మాట్లాడారు. వారం క్రితం జానాలగూడెంలో ఫూట్ బోట్ల వంతులో భాగంగా బీ.సీ పెత్తందారులైన సుధాకర్,పసుల రమణ,శివ, మల్లికార్జున లు తిప్పుకుని ఎస్సీల వంతు రాగానే తిప్పుకోనీయకుండా చేశారన్నారు. అందుకు పోలీసులను ఉపయోగించి భయపెట్టి ఇదంతా చేశారని వాపోయారు. అంతేకాకుండా సింగోటం తిరునాల సందర్భంగా దళితులు ప్రయాణికులను సోమశిల బోట్ల ద్వారా పర్యాటకులు, ప్రయాణికులను బోట్ల ద్వారా దాటిస్తే కొత్తపల్లి పోలీసు స్టేషన్ లో పని చేసే కానిస్టేబుల్ సుదర్శన్ సోమశిల బోటు నిర్వాహకులను భయపెట్టి డబ్బులు తీసుకోవడం దారుణమన్నారు.ఈ విషయం గురించి బాధిత దళిత మహిళలు డీలర్ సుధాకర్ ఇంటికి వెళ్తుండగా సుధాకర్,ఆయన అనుచరులు కులం పేరుతో దూషిస్తూ అవమానపరిచారని,అదే సమయంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుందని,ఈ క్రమంలో ఇరు వర్గాలకు గాయాలయ్యాయన్నారు.అయితే బాధిత దళితులు బీ.సీ పెత్తందారులపై ఫిర్యాదు చేసేందుకు పోలీసు స్టేషన్ వెళ్లగా అప్పటికే సుధాకర్ పోలీసులను మ్యానేజ్ చేసుకుని బాధితులపైనే కేసుపెట్టేలా చక్రం తిప్పడం పలు విమర్శలకు తావిస్తోందన్నారు. దళితులతో కనీసం మాట్లాడకుండానే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి దళితులను అక్రమంగా అరెస్ట్ చేసి చిత్తకబాదారాని మండిపడ్డారు. ఫిర్యాదు పోలీసు స్టేషన్ కు వెళ్లిన బాధితులపైనే అక్రమ కేసులు పెట్టి దారుణంగా కొట్టడం ఏమిటని ప్రశ్నించారు. అందువల్ల బాధిత దళితులను కులం పేరుతో దూషించిన బీ.సీ పెత్తందారులైన సుధాకర్, రమణ,శివ, మల్లికార్జున లపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీకేసు నమోదు చేయాలని, బాధితులకు న్యాయం చేయకుండా ఏకపక్షంగా వ్యవహరించిన కొత్తపల్లి ఎస్.ఐ జయశేఖర్, ఆత్మకూరు రూరల్ సీ.ఐ సురేష్ కుమార్ రెడ్డిలపై చర్యలు తీసుకుని బాధిత దళితులకు న్యాయం చేయాలని కోరారు. లేకుంటే ప్రజా సంఘాలు,కుల సంఘాలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# కొండవీడు ఉత్సవాలతో రాష్ట్ర ఖ్యాతి జాతీయస్థాయిలో ఇనుమడించాలి : మాజీమంత్రి ప్రత్తిపాటికి సీఎం సూచన

బుధవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి కొండవీడు ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను వివరించిన ప్రత్తిపాటి.

నియోజకవర్గ సమస్యల పరిష్కారం.. అభివృద్ధి నిధుల కేటాయింపుపై చొరవ చూపాలని సీఎంను కోరిన ఎమ్మెల్యే.

తెలుగునాటక పరిషత్తుల సమ్మేళన సంఘం - యడ్లపాడు, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా -ఢిల్లీ వారి సంయుక్త సారథ్యంలో భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవాల ప్రచార పత్రాలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి, ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట జనవరి 29 ( అఖండ భూమి న్యూస్):** చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన కొండవీడు కోట సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ రాష్ట్రం గర్వించేలా, ఏపీ ఖ్యాతి జాతీయస్థాయిలో ఇనుమడించేలా అంగరంగవైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.బుధవారం రాత్రి ముఖ్యమంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిసి కొండవీడు ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల గురించి తెలియచేసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఫిబ్రవరి 7, 8 తేదీల్లో నిర్వహించే ఉత్సవ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తంచేసిన ముఖ్యమంత్రి, భారీసంఖ్యలో తరలివచ్చే పర్యాటకులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో నిర్వహణ ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు మార్గంలో చౌడవరం వద్ద రూ.220కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన టన్నెల్ నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలన్న విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**నాటకోత్సవాల ప్రచార పత్రాలు ఆవిష్కరించిన సీఎం**

తెలుగునాటక పరిషత్తుల సమ్మేళన సంఘం - యడ్లపాడు, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా -ఢిల్లీ వారి సంయుక్త సారథ్యంలో ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు గుంటూరులో జరిగే భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం ప్రచార పత్రాలను ముఖ్యమంత్రి స్వయంగా ఆవిష్కరించారని ప్రత్తిపాటి తెలియచేశారు. ఈ సందర్భంగా గుంటూరులో జరిగే నాటకోత్సవాలకు నిర్వాహకులు, తాను ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా ఆహ్వానించినట్టు ఆయన తెలిపారు. తెలుగునాటక పరిషత్తుల సంఘం నిర్వాహకులు ముత్తవరపు సురేశ్ బాబు సమాజశ్రేయస్సు, ప్రజాచైతన్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఏటా ఘనంగా నిర్వహించే నాటకమహోత్సవాల విశిష్టతను సీఎం కు వివరించారని, సురేశ్ కృషిని ముఖ్యమంత్రి ప్రశంసించారని ప్రత్తిపాటి తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైనా 10,14,500 రూపాయలు చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన కోట్ల



**డోన్ ప్రతినిధి, గణేష్, జనవరి 29,(అఖండభూమి న్యూస్ ):** బేతంచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన మొత్తం రూ.10,14,500/- ( పది లక్షల పద్నాలుగు వేల అయిదు వందల రూపాయలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సాయం అందించడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఊరట కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది అని ,ప్రతీ అర్హులైన పౌరుడు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా మా కృషి కొనసాగుతుంది. ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం, అభివృద్ధి మా ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## శారీరక దివ్యాంగుల సంక్షేమ సంఘం డై రీ,క్యాలెండర్ ఆవిష్కరించిన.ఎమ్మెల్యే కేఈ.శ్యాం కుమార్



**పత్తికొండ జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** శారీరక దివ్యాంగులు సంక్షేమ సంఘం డైరీ,క్యాలెండర్ ను పత్తికొండ శాసన సభ్యులు కేఈ.శ్యామ్ కుమార్ చేతుల మీదుగా గురువారం స్థానిక టి డిపి కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా గౌరవ సలహాదారులు అయిన వాల్మీకి లక్ష్మన్న సర్ (విద్యుత్ శాఖ)మరియు పంచా యతీ సెక్రటరీ భాష ,ప్రకాశ్ హెల్త్ డిపా ర్ట్మెంట్.యం శ్రీనివాసులు మహిళా భి వృద్ధి శిశు సంక్షేమ శాఖ మరియు తది తర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అఖండ భూమి
శుక్రవారం 30-01-2026

# బ్రిడ్జి నిర్మాణ లోపాలు సరిచేసి ప్రజల ప్రాణాలు కాపాడండి : మాజీమంత్రి ప్రత్తిపాటి

పసుమర్రు గ్రామస్తులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యపై ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులతో మాట్లాడిన ప్రత్తిపాటి

కుక్కల బెడద లేకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ సిబ్బందిదే

ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించిన ఎమ్మెల్యే





**చిలకలూరిపేట జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** 167 ఏ జాతీయ రహదారి బైపాస్ నిర్మాణంలో భాగంగా పసుమర్రు వద్ద నిర్మించిన బ్రిడ్జి నిర్మాణంలోని లోపాలు.. వాహనదారుల ప్రాణాలు హరిస్తున్నాయని, సమస్య పరిష్కారంపై వెంటనే దృష్టి సారించాలని మాజీమంత్రి ప్రత్తిపాటి ఎన్.హెచ్.ఏ.ఐ విభాగాన్ని ఆదేశించారు. బ్రిడ్జి నిర్మాణం సరిగా లేనందున ఆ ప్రదేశంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పసుమర్రు గ్రామస్తులు ప్రత్తిపాటికి తెలియచేశారు. గురువారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) నిర్వహించి, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యను నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి దృష్టికి తీసుకెళ్లిన ప్రత్తిపాటి.. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించాలని కోరారు. పసుమర్రు బ్రిడ్జి ఒక్కటే కాకుండా. నియోజకవర్గంలో నుంచి వెళ్లే జాతీయ రహదారి, బైపాస్ నిర్మాణంలో ఎక్కడెక్కడ లోపాలున్నాయో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలేమిటో గుర్తించి, వాటి పరిష్కారంపై వెంటనే దృష్టి పెట్టాలని ఆయన ఎన్.హెచ్.ఏ.ఐ వారికి సూచించారు. రోడ్లు, డ్రైనేజ్ లనిర్మాణానికి సంబంధించిన వచ్చిన వినతుల పరిష్కారంపై మున్సిపాలిటీ సిబ్బంది తక్షణమే దృష్టి పెట్టాలన్నారు. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువైందని కొన్ని వార్డుల ప్రజలు ప్రత్తిపాటికి తెలియచేశారు. సమస్యపై స్పందించిన ఆయన.. కుక్కల్ని సురక్షితంగా ఇతర ప్రాంతాలకు తరలించాలని, కుక్కకాట్లతో ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన ఇంజక్షన్లు, మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రధానాసుపత్రిలో అందుబాటులో ఉండేలా చూడాలని, వైద్యసిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ప్రత్తిపాటి మున్సిపల్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో పలువురు చేరిక



**గోకవరం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** గురువారం సాయంత్రం జగ్గంపేట బిజెపి కార్యాలయంలో కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు ల ఆధ్వర్యంలో గోకవరం మండలానికి చెందిన పలువురు బిజెపిలో చేరారు. జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు గోకవరం మండలం రంప ఎర్రం పాలెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు తొట్టా మల్లేశ్వరరావు, అయినాల లక్ష్మణరావు, గోకవరం ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన మిరియాలవెంకన్న దొర, వీర లంకపల్లి గ్రామానికి చెందిన సుంకర త్రిమూర్తులు, గోకవరం గ్రామానికి చెందిన గొర్రెల హరిబాబు, గంటా వీర సత్యనారాయణ, అయినాల రాజకుమార్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, మట్టా మంగరాజు మాట్లాడుతూ భిన్న జాతుల భిన్న కులాల భిన్న మతాల భిన్న ప్రాంతాల భిన్న భాషల భిన్న సంస్కృతుల సమాహారమైన భారతదేశము ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని శక్తివంతమైన దేశమని అటువంటి ఈ భారత దేశంలో అత్యంత శక్తివంతమైన పార్టీ భారతీయ జనతా పార్టీ అని, 1984లో రెండు సీట్లతో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం ఇంతింతై వటుడింతై అన్నట్లుగా దిన దినప్రవర్ధమానమై ఒక మహా వృక్షం లాగా వేళ్ళూనుకుందని దేశంలో మెజార్టీ రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ అధికారంలో ఉందని పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని ఈరోజు గోకవరం మండలం నుండి పలువురు స్వచ్ఛందంగా వచ్చి పార్టీలో చేరడం శుభ పరిణామం అని, ముఖ్యంగా రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన తొట్టామల్లేశ్వరరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ చేసి దేశం కోసం ధర్మం కోసం ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరడం శుభపరిణామం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ, కార్యదర్శి కోనా వెంకట సురేష్, జగ్గంపేట మండల బిజెపి అధ్యక్షులు పల్లా రాము, గోక వరం మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, గోకవరం మండల బిజెపి మాజీ అధ్యక్షుడు ముక్కా శ్రీను,నీరుకొండ సత్యనారాయణ, ఉంగరాల ఆది విష్ణు, తామర్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

# కొండవీడు అభివృద్ధితో గ్రామాల అభివృద్ధి : ప్రత్తిపాటి

సొలస చిరుమామిళ్ల మధ్య రూ.1.40 కోట్లతో నిర్మించే బీటీరోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.

రూ.15 లక్షలతో నిర్మించే పాఠశాల ప్రహరీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.

ప్రజల కోసం చేసే అభివృద్ధిని అందరూ స్వాగతించాలి

**చిలకలూరిపేట జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కొండవీడు కోటకు పూర్వ వైభవం వస్తే.. దాని చుట్టుపక్కలున్న అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ఈ రెండు అంశాలు ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయని, అలానే సమీపగ్రామాల్లోని భూముల ధరలు పెరుగుతాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గ్రామస్థాయి నాయకత్వం ఎప్పుడూ ఒకే తాటిపై నిలవాలని, బహునాయకత్వంతో ప్రజలకు, గ్రామాలకు నష్టమే జరుగుతుందన్నారు. ప్రజలకోసం చేసే మంచిని అందరూ మనస్ఫూర్తిగా స్వాగతించాలి గానీ, అభిప్రాయబేధాలతో వ్యవహరించకూడదన్నారు. యడ్లపాడు మండలం సొలస గ్రామం నుంచి నాదెండ్ల మండలం చిరుమామిళ్ల వరకు రూ 1.40 కోట్లతో వేయనున్న బీటీ రోడ్డుకు ప్రత్తిపాటి గురువారం శంకుస్థాపన చేశారు. అలానే సొలసలోని ఎంపీపీ పాఠశాల చుట్టూ రూ.15 లక్షలతో నిర్మించే ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చిరుమామిళ్ల వరకు వేసే బీటీ రోడ్డు మార్చినాటికి పూర్తయ్యేలా చూడాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. రాష్ట్రప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరగడానికి వీల్లేదన్నారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.







**క్రమశిక్షణ, పట్టుదలతో ప్రజలకోసం పనిచేయాలి...**

ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ, వారికి ఎల్లప్పుడూ అండగా నిలిచే గ్రామ, మండలస్థాయి నాయకులు సమర్థవంతగా పనిచేస్తే, ప్రజలు ఎప్పుడూ టీడీపీ పక్షానే ఉంటారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. నిజాయితీ, నిబద్ధతతో పాటు.. క్రమశిక్షణ పట్టుదలతో ప్రతి కార్యకర్త, నాయకుడు సుశిక్షితులైన సైనికుల్లా ప్రజలపక్షాన పనిచేయాలన్నారు. సొలస నాయకులైన వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డిలు రామలక్ష్మణుల్లా గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారని ప్రత్తిపాటి ప్రశంసించారు. సొలస గ్రామస్తులు కోరిన అన్నిరకాల అభివృద్ధి పనుల్ని కూటమిప్రభుత్వంలోనే పూర్తిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీ భవనం, మరో బ్రిడ్జి, రెండు డొంకల నిర్మాణ పనుల అంచనా వ్యయాలు తయారుచేయాలని ప్రత్తిపాటి గ్రామనాయకులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, జవ్వాజి మధన్ మోహన్, కందిమల్ల రఘురామారావు , మద్దూరి శ్రీనివాస రెడ్డి, పోపూరి వెంకయ్య, ముద్దన నాగేశ్వరరావు, మద్దినేని శివరామకృష్ణ, పిచ్చి రెడ్డి, రామి రెడ్డి, ఏఈ బాలకుమార్, ఎంపీడీవో, ఎమ్మార్వో, అధికారులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా గంటా మధు, కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ ఎంపిక





**ఆలమూరు, జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గురువారం కొత్తూరు సెంటర్ ఎస్ జె ఆర్ కల్యాణ మండపంలో కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రామచంద్రపురం జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ కప్పల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పాత కార్యవర్గ సభ్యులు మరియు సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పాత కార్యవర్గ సభ్యులు సరికొత్త బృందాన్ని ప్రకటించారు.కోనసీమ ఆలమూరు మండల?ప్రెస్ క్లబ్ మాజీ కార్యవర్గ ప్రెసిడెంట్ కర్రి పూర్ణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గంగాధర్,గోపాల కృష్ణ మరియు ఇతర కమిటీ సభ్యులు అందరూ చర్చించి, క్లబ్ భవిష్యత్తు కార్యకలాపాల కోసం నూతన అభ్యర్థుల పేర్లను ఏకగ్రీవంగా ఖరారు చేశారు. ఎటువంటి విభేదాలు లేకుండా, అందరి సమ్మతితో ఈ ఎన్నిక జరగడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ప్రెసిడెంట్ గా గంటా మధు,వైస్ ప్రెసిడెంట్ గా పంది సురేష్ గౌడ్,సెక్రటరీ గా ప్రభాత్ మరియు రాము,ట్రెజరర్ గా సురేష్,సభ్యులు గా శివ,రంగనాద్ లను ఎన్నిక చేసారు,ఈ సందర్భంగా పాత కార్యవర్గ సభ్యులను నూతన కార్యవర్గం దుశ్శాలువాలు కప్పి,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ప్రెసిడెంట్ కర్రి పూర్ణ రెడ్డి మాట్లాడుతూ.. గడిచిన కాలంలో క్లబ్ సభ్యులు అందించిన సహకారం మరువలేనిదని, అదే స్ఫూర్తితో నూతన కార్యవర్గం కూడా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన అధ్యక్షుడిగా ఎంపికైన గంటా మధు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, క్లబ్ గౌరవాన్ని పెంచడం కోసం తమ బృందం నిరంతరం శ్రమిస్తుందని వారు పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరు

బాణాసంచాలతో పట్టణములో వైకాపా శ్రేణుల వేడుకలు.



**యర్రగొండపాలెం,జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపులో భాగంగా అక్రమ మద్యం కేసులో అరెస్టయినా ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి గురువారం నాడు బెయిల్ మంజూరైన సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం పట్టణం లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైకాపా శ్రేణులు బాణాసంచా పేల్చి వేడుకలు నిర్వహించారు.

# మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ గ్లోరి యానేట్ సోపాటి




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్య క్షుడు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన వర్క్ షాపు నాకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు టీడీపీ జాతీయ ప్రధా న కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ కు బాపట్ల టీడీపీ పార్లమెంట్ అధి కార ప్రతినిధి డాక్టర్ గ్లోరి యానేట్ సోపాటి ముఖ్య అతిథిగా బాపట్ల జిల్లా నుండి పాల్గొన్నారు మంత్రి నారా లోకేష్ ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు మంత్రి నారా లోకేష్ ఆమె ప్రత్యేకంగా అభినందించారు విద్యావంతురాలై తెలుగుదేశం పార్టీ కోసం మీరు చేస్తున్న కృషి పట్టుదల చూస్తుంటే అమోహం గర్వకారణంగా ఉందని కొనియాడారు

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవంటున్న జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి




**త్రిపురాంతకం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండల కేంద్రం లోని ప్రైవేట్ ఎరువుల దుకాణాలను గురువారం ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి,మార్కాపురం వారు బాలాజీ నాయక్ యర్రగొండపాలెం వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకట రమణ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదే విధముగా దుకాణ యజమానులకు నిర్ణీత ధర కంటే ఎక్కువ ధరకు అమ్మరాదు అని,ఎవరైన అమ్మిన ఎడల చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో భాగంగా డి.వి.ఎన్ కాలనీ రైతులకు దగ్గర ఉండి ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఎరువులు అమ్మించటం జరిగింది.త్రిపురాంతకం మండలం లో 200 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు.త్రిపురాంతకం సొసైటీ నందు 12 టన్నులు,టూబాకో గో డౌన్ నందు 10 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నది అని,వెల్లంపల్లి మరియు విశ్వనాథపురం సొసైటి నందు కూడా యూరియా అందుబాటులో ఉన్నది అని కావలసిన రైతులు అవసరం మేరకె యూరియా తీసుకోవాలని రైతులకు సూచించారు.గౌరవ జిల్లా కలెక్టర్ ,మార్కాపురం వారు ఇచ్చిన ఆదేశాల మేరకు రైతు సేవా కేంద్రం సిబ్బంది ని ప్రైవేటు దుకాణాలు,సొసైటీ ల వద్ద విధులు కేటాయించటం జరిగిందని తెలిపారు.సమస్య రాకుండా యూరియా రైతులకు అందచేస్తాము అని వదంతులు నమ్మి ఎవ్వరు తొందర పడి ఎక్కువ యూరియా తీసుకొని నిల్వ చేసుకోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి పాల్గొన్నారు

# నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్న



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల ఎం బి పట్నం గ్రామంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణను గురువారం ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు విచ్చేసి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం ఎన్టీఆర్ అని నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత రాజకీయ జన్మనిచ్చింది ఒక్క ఎన్టీఆర్ అని మహిళలకు ఆస్తిలో సమాన హక్కు మహిళలకు రాజకీయాల్లో ఉద్యోగాల్లో సమాన హక్కు కల్పించినది నందమూరి తారక రామారావు అని ఆయన కొనియాడా గ్రామాల్లో అభివృద్ధి వైపు అందరూ కలిసిమెలిసి పనిచేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లి బాపన్నాయుడు అచ్చిరాజులు కుసిరెడ్డి విష్ణుమూర్తి పల్లి శ్రీనివాసరావు రాయపరెడ్డి వెంకటరమణ వర్రె చరణ్ కుమార్ అనకాపల్లి జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కోరు బెల్లి మణి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మహిళా కార్యకర్తలు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తిరుమల లడ్డులో కలిపింది నెయ్యే కాదు,కల్తీ నెయ్యి

వెన్నా శివ,పర్వత సురేష్

సీతంపేట దుర్గా మీనాక్షి ఆలయంలో శుద్ధి కార్యక్రమం

అనంతరం గోడలకు అంటించిన మహా పాపం నిజం.. పోస్టర్లు





**శంఖవరం, జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డు ప్రసాదం తయారీకి సరఫరా అయ్యింది అసలు నెయ్యే కాదని.. కల్తీ నెయ్యి అని పలు ఆధారాలతో సిబిఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం స్పష్టం చేసిందని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,టిడిపి సీనియర్ నేతల పర్వత సురేష్ అన్నారు.గురువారం కత్తిపూడి శివారు సీతంపేట గ్రామంలో దుర్గ మీనాక్షి ఆలయంలో శుద్ధి కార్యక్రమం చేసి పార్టీ ఆదేశాలతో,ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనతో వెన్నా శివ, పర్వత సురేష్ ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు మహా పాపం నిజం.. అది నెయ్యే కాదు పేరుతో పోస్టర్లను గ్రామంలో గోడలకు అంటించడం జరిగింది.ఈ సందర్భంగా వెన్నా శివ,పర్వత సురేష్ మాట్లాడుతూ పాలు లేకుండానే నెయ్యి తయారు చేశారని సిట్ తేల్చిన విషయంపై వైసీపీ నేతలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.చుక్క పాలు లేకుండా పూర్తిగా రసాయనాలతో నెయ్యి తయారు చేసి లడ్డూల కోసం వినియోగించారని తెలిపారు.దీనితో సుమారు 235 కోట్ల మేర టీటీడీకి నష్టం కలిగించారని,అంతకుమించి కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారని దర్యాప్తులో తేలింది అన్నారు.కల్తీ నెయ్యి ఉపయోగించి ప్రసాదాలు తయారుచేసి మహా పాపం చేశారన్నారు.ఇప్పటికైనా కల్తీ గాళ్ళు తప్పు తెలుసుకుని స్వామి వారిని క్షమాపణ కోరాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గాబు కృష్ణ మూర్తి,ఈగల దేవుళ్ళు,బద్ది రామారావు,పీర్ల అప్పారావు,రౌతు శివ,కంచిబోయిన శ్రీను,కొయ్యా రమణ,బుర్రా వాసు,అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

# పోతులూరులో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**ప్రత్తిపాడు, జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామంలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏవో జోకా అమృత మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసికోవాలని,మండలంలోని రైతులందరూ రబీ పంట నమోదు రైతు పేరు మీద చేసుకోవాలని, దీనికి ఫిబ్రవరి 20వ తేదీ గడువు అన్నారు.అలాగే ఈ కేవైసీ ప్రతి రైతు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.అపరాలు వేసే రైతులకు పల్లాకు తెగులు నివారణకు పసుపు అట్టలు (ఎల్లోస్టిక్ ట్రాప్స్) పొలాల్లో పెట్టుకోవాలని,కాన్ఫిడర్ కానీ, ఏమిడా క్లోప్రేడ్ స్ప్రే చేసేటప్పుడు వేప నూనె 5 ఎంఎల్ చొప్పున లీటరుకు కలిపి పిచికారి చేస్తే సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు.రసం పీల్చే పురుగులు యొక్క ఉధృతి తగ్గుతుందని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు, కూటమి నాయకులు,వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి
శుక్రవారం 30-01-2026

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేసిన ప్రత్తిపాటి

మైనారిటీ విద్యార్థినీ విద్యార్థులకు ఖురాన్, ఉర్దూ పాఠ్యపుస్తకాలు అందజేసి, ముస్లిం మైనారిటీ సెల్ వారి సేవా కార్యక్రమాల్ని ప్రశంసించిన ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం దాతలు, స్వచ్ఛందసంస్థలు తమవంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని పురుషోత్తమపట్నం ప్రాథమిక, ఉర్దూ పాఠశాలల విద్యార్థులకు గురువారం ఆయన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఉర్దూ పుస్తకాలు, ఖురాన్ ప్రతులు అందచేశారు. ముస్లిం మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులకు పుస్తకాలు అందించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. ముస్లిం విద్యార్థులతో పాటు..అన్నివర్గాల పిల్లల చదువులకు అవసరమైన సహాయం అందించడంలో ముస్లిం మైనారిటీ సెల్ ఉదారంగా వ్యవహరిస్తోందన్నారు. విద్యార్థులతో పాటు, నిరుద్యోగ యువతకు అండగా నిలిచేలా మైనారిటీ సెల్ భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం ఖబరస్తాన్ లో బోరు పంపు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త.పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బేరింగ్ మౌలాలి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, షేక్ కరిముల్లా, నిర్వాహకులు ఖాజా హుస్సేన్, షేక్ జానీ, షేక్ సుభాని (చోటు), మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా కాలేజీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన



**డోన్ ప్రతినిధి, గణేష్, జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా మధు ఫంక్షన్ హాల్‌లో కాలేజీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం డోన్ మోటార్ వెహికిల్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ మున్సిపల్ కమిషనర్ శ్రీ ప్రసాద్ గౌడ్ గారు, డోన్ టౌన్ సీఐ శ్రీ ఇంతియాజ్ బాషా గారు, ఆర్ అండ్ బి డీఈ శ్రీ శ్రీనివాసులు గారు హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సుధా కాలేజీ ప్రిన్సిపల్స్ తోపాటు సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.రోడ్డు పై జరుగుతున్న ఆక్సిడెంట్ ప్రమాదల భారిన పడకుండా తాగు జాగ్రత్తులు, అలాగే వాహనాలు నడెపటప్పుడు భద్రత నియమాలు తప్పకుండ పాటించలాన్నారు. అధికారులు ఫైన్ వేస్తారనే భయంతో కాకుండా స్వాతహాగా బాధ్యత కల్గిన పౌరిడిగా వ్యవహారించాలన్నారు. యువకులు చేయువ్యసనలా బారిన పడి ద్విచక్ర వాహనాల నడుపుతూ ప్రమాదలకు గుర్రై వారి కుటుంబాలకు కన్నీటి రోధన ను మిగిలిస్తున్నారు అని అన్నారు....ల

## కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయుడి హుండీ లెక్కింపు





**గుంతకల్ ప్రతినిధి కసాపురం సురేష్ జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం హుండీలు తెరిచి లెక్కింపు చేయగా, గడిచిన 51 రోజులకు గాను రూ.44,91,833/-లు మరియు అన్నదాన శాల హుండీ ద్వారా రూ.1,46,732/-లు ఆదాయం వచ్చియున్నది. ఆదేవిధముగా రెండు గ్రాముల బంగారం, వెండి 0-450 గ్రాములు, విదేశ కరెన్సీ నేపాల్-1, USA Dollars -7, Libiya దినార్స్-4(50) హుండీ ద్వారా వచ్చినవి. ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన డిప్యూటీ కమీషనరు మరియు కార్యనిర్వాహణధికారి శ్రీ మేడేపల్లి విజయరాజు, ఆలయ అనువంశిక ధర్మకర్త శ్రీమతి కె. సుగుణమ్మ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కె. రాఘవా చార్యులు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఓ. వెంకటేశ్వరుడు, పర్యవేక్షకులు బి.రామ్మోహన్ రావు, పి.వెంకటేసులు, ఆలయ సిబ్బంది , ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, మండి బజార్ బ్రాంచ్ సిబ్బంది, గుంతకల్, పోలీసులు, గ్రామ ప్రజలు , హనుమాన్ సేవాసమతి, గుంతకల్, బాలాజి సేవా సమితి, కర్నూల్, శ్రీరామ సేవాసమితి, నంద్యాల మరియు శ్రీ వీరభద్ర సేవాసమితి, బళ్లారి వారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంఈఓ పి.ఆంజనేయులుకు ఘన సన్మానం



**యర్రగొండపాలెం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 27వ తేదీన మార్కాపురం జిల్లాలోని 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంఈఓ అవార్డును అందుకున్న పెద్దిటి ఆంజనేయులు, సీఆర్ఎంటి తూమాటి కోటేశ్వరరావులను అభినందిస్తూ గురువారం యర్రగొండపాలెంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఏపీజెఎసి రాష్ట్ర వర్క్ చార్జెడ్ కార్యాలయంలో వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య,సీఆర్ఎంటిల బృందం, యుటిఎఫ్ ల ఆధ్వర్యంలో శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటంలో కృషిచేస్తున్న ఎంఈఓకు ఉత్తమ అవార్డు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 ఎస్ మల్లు నాయక్,ఆర్అండ్ బి మార్కాపురం జిల్లా అధ్యక్షులు మండ్ల వెంకటసుబ్బయ్య, రాములు నాయక్ ,ఏ అబ్రహం, బి గురవయ్య,బిపిఎం గర్నెపూడి భాస్కరరావు,బూదాల చిన్నయ్య,సీఆర్ఎంటి విఆర్ఎస్ మూర్తి, వి యల్లయ్య, ఎస్ దుర్గారావు,ఈ శ్రీనివాసులు,డి హనుమంతు నాయక్,ఐఆర్టి ఉపాధ్యాయులు చెన్నకేశవులు, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి రవికుమార్, వైపాలెం మండల అధ్యక్షులు ఆర్ ఏస నాయక్, డి మల్లికార్జున రెడ్డి మరియు సీనియర్ నాయకులు,యూనియన్ సభ్యులు అందరూ తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న బి.దయాకర్, మరియు పైలట్ శీనుని సన్మానించిన త్రిపురాంతకం అంబేద్కర్ కాలనీ యూత్






**త్రిపురాంతకం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలము ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి బి.దయాకర్ మరియు 108 విభాగములో పనిచేస్తున్న పైలెట్ శీనుని వారి శాఖలకు సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ప్రశంసాపత్రం అందజేసిన సందర్భముగా త్రిపురాంతకం అంబేద్కర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో వారిని దృశ్యాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంచి అభినందనలు తెలియజేసి రాబోయే రోజుల్లో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు

# శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని పూలతో అలంకరించిన బదిరెడ్డి బ్రదర్స్

భీష్మ ఏకాదశి సందర్బంగా ఆలయంలో వేకువ జామునే ప్రత్యేక పూజలు

పల్లకి సేవలో బదిరెడ్డి బ్రదర్స్

దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి- బదిరెడ్డి గోవింద్







**ఏలేశ్వరం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని భీష్మ ఏకాదశి సందర్భంగా పూలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ఈ శివాలయంలో గత కొద్ది సంవత్సరాలగా బదిరెడ్డి కుటుంబీకుల పూర్వీకుల నుండి భీష్మ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఆ ఒరవడిని కొనసాగిస్తూ నిత్యం భక్తి శ్రద్ధలతో అనేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవిందుబాబు ప్రతి ఏడాది లాగే ఈ భీష్మ ఏకాదశికి కూడా తన సొంత ఖర్చులతో శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలకరించి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయన ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేసారు.వేకువ జామునే వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి,ఏలేశ్వరం నగర పంచాయతీ 3 వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవిందు దంపతులు,17 వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి వెంకటరమణమ్మ,యువ నాయకులు బదిరెడ్డి వెంకన్నబాబు దంపతులచే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భీష్మ ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి,అమ్మవార్లని దర్శికుంచున్నారు.అలాగే ఆలయం నుండి మొదలుకొని నగర పంచాయతీ పుర వీధుల గుండా శ్రీ రాజరాజేశ్వరి,శ్రీ రామలింగేశ్వర స్వామి వార్లని ఊరేగించిన అనంతరం బదిరెడ్డి గోవిందు బాబు ఇంటి వద్ద ప్రత్యేక పూజలు చేయడంతో ఈ కార్యక్రమం ముగుస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు.శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు,శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవిందుబాబు వేడుకున్నట్లు తెలిపారు

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు తక్షణమే పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ

అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా...

సి.పి.ఐ. (ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో

తాసిల్దార్ కార్యాలయం ముట్టడి...

ప్రభుత్వ పథకానికి అధికారులే అడ్డంకి -- గృహ లబ్ధిదారుల తీవ్ర ఆందోళన...




**నందికొట్కూరు జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన--ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరైన నిరుపేద లబ్ధిదారులకు తక్షణమే పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సి.పి.ఐ. (ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో నందికొట్కూరు తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేశారు.ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కాటేపోగు సామన్న అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీలో 29 వార్డులు ఉండగా,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,ఓసీ వర్గాలకు చెందిన పేద ప్రజలు వ్యవసాయ కూలి పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సొంత స్థలం ఉన్నప్పటికీ ఇల్లు లేని నిరుపేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఎన్టీఆర్ గృహ నిర్మాణం కోసం రూ. 2 లక్షల 50 వేల ఆర్థిక సహాయం మంజూరు చేశాయని గుర్తు చేశారు.నందికొట్కూరు పట్టణానికి సుమారు 400 గృహాలు మంజూరైనప్పటికీ, హౌసింగ్ అధికారులు వర్క్ ఆర్డర్లు ఇచ్చిన అనంతరం లబ్ధిదారులు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించి రెండు నెలలు గడిచినా ఇప్పటికీ పొజిషన్ సర్టిఫికెట్లు జారీ కాలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.లబ్ధిదారులు ఇప్పటికే పునాదులు వేసి,బేస్ మట్టాలు పూర్తిచేసి సుమారు రూ. 2 లక్షల వరకు ఖర్చు చేసినప్పటికీ, అవసరమైన సర్టిఫికెట్లు రాకపోవడంతో మంజూరైన ఇళ్లు రద్దవుతాయేమోనన్న భయాందోళనలో ఉన్నారని తెలిపారు.ఏ.బీ.ఎం.పాలెం, సి.ఎస్.ఐ.పాలెం,నీలిషికారిపేట,ఎస్.ఎస్.ఆర్.నగర్, వాల్మీకి నగర్,బైరెడ్డి నగర్,హాజీ నగర్,విద్యా నగర్ తదితర ప్రాంతాల్లోని పేదలు గతంలో అనుభవ హక్కులు,పూర్వీకుల నుంచి వచ్చిన భూములు,కొనుగోలు ఒప్పందాల ఆధారంగా నివాసాలు ఏర్పరుచుకున్నారని,ఇప్పుడు అకస్మాత్తుగా పట్టాలు తెమ్మంటే ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2017--18 సంవత్సరంలోనే వేలాదిమందికి పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసిన విషయం గుర్తు చేస్తూ,ప్రస్తుతం తాసిల్దార్ కార్యాలయం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ కూడా జోక్యం చేసుకుని అర్హులైన పేదలందరికీ అవసరమైన అనుబంధ పత్రాలు, పొజిషన్ సర్టిఫికెట్లు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం తాసిల్దార్ శ్రీనివాసులు కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. (ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ తాలూకా నాయకులు లింగాల శ్రీనివాసులు, కాటేపోగు సోమన్న, వేల్పుల ఏసన్న,ఎం. నారాయణ,శికారి మధు,ఏబీఎం పాలెం రాజేష్,భాష రహంతుల్లా,అఖిల భారత ప్రగతిశీల మహిళా నాయకురాలు ఎస్.బేబీ,ఎస్.మూర్తి, జాబి.వి.నాగేంద్రమ్మ, పి.మణికుమారితో పాటు పలువురు గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చుక్కపాలు లేకుండా 60 లక్షల కిలోల కల్తీనెయ్యి ఎక్కడ నుంచి వచ్చింది : మాజీమంత్రి ప్రత్తిపాటి

కల్తీ నెయ్యి కేసు విచారణ పూర్తికాకముందే జగన్ ముఠా తొందరపాటుతో ముందరి కాళ్లకు బంధాలు వేసుకుంటోంది...

తమ నాయకుడు తిరుమల కేంద్రంగా సాగించిన పాపాలు ప్రజలకు బహిర్గతం చేస్తోందన్న భయం.. దురాలోచనతోనే వైసీపీనేతలు సిట్ విచారణకు వక్రభాష్యాలు చెబుతున్నారు.

కమీషన్లు ముట్టచెప్పే అనర్హులకు టెండర్లు కట్టబెట్టడం, కల్తీనెయ్యితో లడ్డూల తయారీలో జగన్, నాటి టీటీడీ పాలకమండలి పాత్ర సుస్పష్టం..



**చిలకలూరిపేట జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** చుక్కపాలు లేకుండా, దాదాపు 60 లక్షల కిలోల కల్తీనెయ్యి తయారీ, దానితో 20 కోట్లకు పైగా శ్రీవారి లడ్డూలు తయారుచేసి ఘోరమైన పాపానికి ఒడిగట్టింది చాలక..వైసీపీనేతలు ఇంకా నెయ్యి కల్తీ జరగలేదు.. జంతువుల కొవ్వు లేదని వాదించడం వారి అజ్ఞానానికి, దిగజారుడుతనానికి నిదర్శనం. సుప్రీంకోర్టు నియమించిన సిట్ విచారణలోని అంశాలపై వైసీపీనేతల వక్రభాష్యాలు వారికే చేటు చేస్తాయి. తమ నాయకుడి పాపాలు ప్రజలముందు ఉంచుతుందన్న దురుద్దేశం, దుగ్ధతోనే వైసీపీనేతలు సిట్ దర్యాప్తుకు వక్ర భాష్యాలు చెబుతున్నారు. సిట్ విచారణ పూర్తికాకముందే జగన్ ముఠా తొందరపాటు చర్యలతో ముందరి కాళ్లకు బంధాలు వేసుకుంటోంది. పాలసేకరణ సామర్థ్యం లేని సంస్థలు 60 లక్షల కిలోల నెయ్యిని ఎలా సరఫరా చేశాయో వైసీపీనేతలు చెప్పాలి.నచ్చిన వారికి నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకు ఎన్నోఏళ్ల నుంచి ఉన్న కఠినమైన టెండర్ నిబంధనలు వైసీపీప్రభుత్వం మార్చింది నిజం కాదా? కమీషన్లు ముట్టచెప్పే అనర్హులకు టెండర్లు కట్టబెట్టింది వాస్తవం కాదా? స్వామి వారి ప్రసాదాల్లో వినియోగించిన నెయ్యిలో జంతు కొవ్వు ఉందని ఎన్.డి.డి. బీ ఇచ్చిన నివేదికను సిట్ ధృవీకరించలేదా?

**అపవిత్ర కార్యాల్లో జగన్ నాటి టీటీడీ పాలకమండలి పాత్ర సుస్పష్టం...**

కల్తీనెయ్యితో లడ్డూలు తయారు చేయించి, హిందువుల మనోభావాలతో ఆటలాడి. తనలోని మత విద్వేషాన్ని జగన్ సంతృప్తి పరుచుకున్నాడనేది పచ్చి నిజం. తిరుమల ప్రసాదాల్లో కల్తీ నెయ్యి వాడకం సహా, తన హయాంలో పవిత్ర క్షేత్రంలో జరిగిన ప్రతిపాపంలో జగన్.. ఆనాటి టీటీడీ పాలకమండలి పాత్ర సుస్పష్టం. కెమికల్స్ తో కల్తీనెయ్యి తయారీ.. ఆ బాగోతం తాలూకా నిజాలు బయటకు రాకుండా సంబంధిత సాక్ష్యాలు రూపుమాపడం.. టీటీడీకి నష్టం చేకూర్చేలా ఇతర చర్యలకు పాల్పడిన వ్యవహారాలన్నింటికీ మూలకారకుడు జగనే. కల్తీ నెయ్యితో లడ్డూల తయారీ.. భక్తులకు అందించే అన్నప్రసాదంలో నాసిరకం పదార్థాల వినియోగం....పరకామణి భద్రత తగ్గించి భక్తుల సొమ్ముకు ఎసరు పెట్టడం.. అన్యమతస్తుల్ని ప్రోత్సహించి టీటీడీ ప్రతిష్టను పలుచన చేయడం వంటి ప్రతి చర్య వెనుకా జగన్ హస్తం ఉంది. ఆయనకు తెలియకుండా ఇంతటి దారుణాలకు ఒడిగట్టే ధైర్యం నాటి ప్రభుత్వ పెద్దలకు, టీటీడీ పాలకమండలికి ఉండదు.

**వైసీపీనేతలు గుడిమెట్ల డ్రామాలు ఆపకుంటే ....**

కల్తీనెయ్యిలో జంతుకొవ్వులేదని వైసీపీనేతలు అప్పుడే ఎలా చెబుతారు? తమ వాదనను బలపరిచే ఆధారాలుంటే వారు వాటిని సిట్ కు, న్యాయస్థానాలకు అందచేయకుండా.. అనుకూల మీడియాలో దుష్ప్రచారం చేయించడంలోని ఉద్దేశం ఏమిటి? వైసీపీ నేతలు గుడులు.. గుడిమెట్ల శుభ్రత డ్రామాలు ఆపకుంటే ప్రజలు వారిని శాశ్వతంగా ఆ మెట్లకే పరిమితం చేస్తారు. తిరుమల పవిత్రత, విశిష్టతను జగన్ మంటగలిపాడన్నది జగమెరిగిన సత్యం. తిరుమల స్వయంప్రతిపత్తి, ప్రాశస్త్యం తగ్గించి, తన పరపతి, ప్రతిష్ట పెంచుకునేలా వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు కలియుగ దైవమైన వేంకటేశ్వరస్వామితో ఆటలాడినందునే 2024 ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకుంది. స్వామి హెచ్చరికను బేఖాతరు చేస్తూ, ఇప్పటికీ తప్పు తెలుసుకోకుండా ప్రవరిస్తే.. వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ తెరమరుగు కావడం ఖాయం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# ప్రత్తిపాటి సేవా సేవ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు కితాబు

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే సేవ కార్యక్రమాలను అన్ని తానై నడిపిస్తున్న కంచర్ల శ్రీనివాసరావు ను అభినందించిన చంద్రబాబు



**చిలకలూరిపేట జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న నేత, మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. తాజాగా ఆయన ఆధ్వర్యంలో టి.ఎన్.టి.యు.సి.రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన కంచర్ల శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రత్తిపాటి పుల్లారావు మూడు దశాబ్దాలుగా సాగిస్తున్న అప్రతిహతంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు.

**ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా ప్రస్థానం...**

ప్రత్తిపాటి పుల్లారావు కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, ఎన్నో సేవా కార్యక్రమాలు ఉచిత మెడికల్ క్యాంపులు,నిర్వహించి వేలాది మందికి గుండె,మోకాళ్ళ శస్త్ర చికిత్సలు చేయించటంతో పాటుగా లక్షలాదిమంది కళ్ళ ఆపరేషన్లు చేయించిన ఒక గొప్ప మానవతావాది సేవాతత్పరుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారనీ. ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా గత 30 ఏళ్లుగా ఆయన చేస్తున్న కార్యక్రమాలు ఎందరో పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని.కరోనా విపత్తు సమయంలో ప్రజలు అల్లాడుతుంటే, తన సొంత వనరులతో పేదలకు నిత్యావసరాలు, వైద్య సహాయం అందించి అండగా నిలిచారనీ ఇవే కాకుండా మన సంస్కృతి సంప్రదాయాలు,సాంస్కృతిక వినోదం ప్రజలకు మానసిక ఉల్లాసం కలిగించేందుకు ఈటీవీ, హెచ్ ఎమ్ టివి వంటి ప్రముఖ వేదికల ద్వారా వివిధ వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేసి, తన నియోజకవర్గ ప్రజలతో మమేకమయ్యారనీ. ప్రత్తిపాటి పుల్లారావు పట్ల అభిమానం,తెలుగుదేశం పార్టీ నాయకత్వం పట్ల ఉన్న అచంచలమైన విశ్వాసంతో ప్రభుత్వ ఉద్యోగానికి సైతం వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తున్నానని చంద్రబాబుకి వివరించారు. నాయకుడిపై అభిమానం కంచర్ల శ్రీనివాసరావు వ్యక్తిత్వం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించి తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని మార్గ దర్శనం చేశారు.

# నెయ్యి కాని నెయ్యి తో తిరుమల లడ్డూ ల తయారీతో వైసిపి పతనం ఖాయం






సిట్ నివేదికలో అంశాలపై ప్రజలను ఏ మార్చేలా వైసిపి తప్పుడు ప్రచారం.

దేవదేవుడు ఆగ్రహానికి వైసిపి గురికావ డం తథ్యం.

ఇప్పటికన్నా పశ్చాత్తాపం పొంది ప్రాయ శ్చిత్తం చేసుకోవాలి.

**పత్తికొండ జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** నెయ్యి కానీ నెయ్యితో తిరుమ ల లడ్డు తయారీతో వైసిపి పతనమైంద ని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కు మార్ ఆదేశాల మేరకు పత్తికొండ,మద్ది కెర,తుగ్గలిలో మండలాలలో మండల కన్వీనర్ల సమక్షంలో విలేకరుల సమావే శం గురువారం నిర్వహించడం జరిగిం ది ఈ సందర్భంగా పత్తికొండ పట్టణం లో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామానా యుడు సొసైటీ చైర్మన్ చందోలి రంగప్ప తుగ్గలి లో మండల అధ్యక్షులు తిరుపా ల్ నాయుడు మద్దికెరలో మాజీ జెడ్పిటి సి.రాజన్న యాదవ్ మండల అధ్యక్షు లు న్యాసరి లక్ష్మి నారాయణలు తుగ్గలి మండలం తిరుమల నాయుడులు ఆ యా మండలాలలో సమావేశం నిర్వ హించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం లో తిరుపతి లడ్డూల్లో ఉపయోగించే నె య్యి విషయంలో కల్తీ నెయ్యిని వాడి భక్తుల మనోభావాలు,తిరుమల పవిత్ర త దెబ్బతీశారని వ్యాఖ్యానించారు.సు ప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ రిపోర్టు బ యటకు వచ్చిన సుప్రీంకోర్టు ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సిట్ నిజానిజాలు ని గ్గు తేల్చి పాలు,పాలు పదార్థాలే లేని క ల్తీ పదార్థాలతో లడ్డూలను తయారు చే సినట్లు బయట పెట్టిందన్నారు.నాడు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా ఈ అంశాన్ని లేవనెత్తడం జరిగిందన్నా రు.లడ్డూల నాణ్యతను దెబ్బతీసి దేవ దేవుడు అయినటువంటి తిరుమల తి రుపతి వెంకటేశ్వర స్వామి భక్తుల మనో భావాలు వైసీపీ నాయకులు దెబ్బతీశా రని ఆయన విమర్శించారు.తప్పు జరి గిందని సిట్ తేల్చినా పశ్చాత్తాపం లేకుం డా వైసిపి నాయకులు ఎదురు దాడి చే స్తున్నారన్నారు.తమ పేరు బయటికి రా కుండా తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి కో ర్టుకి వెళ్లి స్టే తెచ్చుకున్న సంగతి గుర్తు చేశారు.ఇప్పుడు తప్పు జరిగిందని తేల దంతో దీనికి పూర్తి సమాధానం వైసిపి పార్టీ చెప్పాలన్నారు.జగన్మోహన్ రెడ్డి శ్రీ వారి భక్తులకు బహిరంగ క్షమాపణ చె ప్పాలన్నారు.ఎందుకంటే 60లక్షలటన్ను ల నెయ్యి కానీ కల్తీ పదార్థం వాడటం జ రిగిందని,సుమారు 250కోట్ల అవినీతి జరిగిందని సిట్చెప్పిందన్నారు.పాలప దార్థం లేకుండా చేసిన నెయ్యి కాని నె య్యిని రసాయనాలతో తయారు చేశా రని,భక్తులకి,కల్తీ పదార్థాలతో తయా రుచేసిన 20 కోట్ల లడ్డూలు అందించా రు అంటే ఎంత అపవిత్రం జరిగిందో దీ ని బట్టి అర్థం అవుతుందన్నారు. వైసీపీ హయాంలో దేవాలయాలపై నిరంతరం దాడులు కొనసాగాయని,బెజవాడ దుర్గ మ్మ తల్లి వెండి సింహాలు చోరీ గాని, అం తర్వేది లక్ష్మీ నరసింహ స్వామి రథం ద గ్ధం చేయటం,సింహాచలంలో అపవిత్ర మైన కార్యక్రమాలు,రామఘట్టం సంఘ టన ,ఎన్నో అపవిత్రమైన కార్యక్రమాలు చేస్తూ ఆఖరికి దేవదేవుడైనటువంటి తి రుపతి వెంకటేశ్వర స్వామితో కూడా ప రాచకాలన్నట్లుగా,నాటి ప్రభుత్వం,వారి తాబేదార్లూ వ్యవహరించడం జరిగింద న్నారు. తిరుమల తిరుపతి వ్యవహారం లో నాటి వైసిపి ప్రభుత్వం చాలా దారు ణంగా వ్యవహరించిందన్నారు.వారు ఇ ప్పటికైనా పశ్చాత్తాపం చెందాలని,జరిగి న తప్పును తప్పుగా ఒప్పుకుని ప్రాయ శ్చిత్తం చేసుకోవాలన్నారు.కోర్టులకు వెళ్లి మరలా ఇంకో రకంగా విచారణ అగేవి ధంగా ప్రయత్నం చేయడం కాకుండా క నీసం చేసిన అపచారానికి ప్రాయశ్చిత్తం చేసుకుంటే దేవదేవుడు క్షమించడానికి అవకాశం ఉంటుందన్నారు.లేకపోతే చే సిన పాపాలకు ఏ రకంగా వారు శిక్షింప బడతారనేది ఆ దేవదేవుడైన వెంకటేశ్వ ర స్వామి చూసుకుంటారని హెచ్చరిం చారు.అలాగే ప్రభుత్వం కూడా ఈ అం శంపై కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కాలశాలలో ఘనంగా “ఓపెన్ డే “కార్యక్రమం

**నందికొట్కూరు జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందికొట్కూరులో ఎఫ్ఏసి ప్రిన్సిపల్ కే.రంగముని ఆధ్వర్యంలో “ఓపెన్ దే”కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నందికొట్కూరు,బాలికల జూనియర్ కళాశాల నందికొట్కూరు, పట్టణంలోని ప్రైవేటు జూనియర్ కళాశాలలు,ప్రభుత్వ జూనియర్ కళాశాల మిడుతూరు మరియు నందికొట్కూరు చుట్టుప్రక్కల ప్రాంతంలోని జూనియర్ కళాశాలల నుండి దాదాపు 160 మంది ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులను కళాశాలకు తీసుకొని వచ్చి కళాశాల తరగతి గదులు,డిజిటల్ తరగతి గదులు,కళాశాల గ్రంథాలయము,కంప్యూటర్ ల్యాబ్లు,సైన్స్ విభాగాల ప్రయోగశాలలు,జెకెసి కంప్యూటర్ ల్యాబ్, సెమినార్ హాల్ సదుపాయ ము,సువిశాలమైన క్రీడా మైదానము,ఏపీ ఎస్ ఎస్ డి సి స్కిల్ హబ్ సెంటర్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ శబరి.ఎంపీ లాడ్స్ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్ మొదలైన అన్ని సౌకర్యాలు వివిధ జూనియర్ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు చూపించి సుదీర్ఘ బోధన అనుభవం కలిగినటువంటి నిష్ణాతులైన అధ్యాపక సిబ్బంది మరియు మంచి అధ్యాపకేతర సిబ్బంది మా కళాశాలలో ఉన్నారని వివరించి వచ్చే విద్యా సంవత్సరం 2026 - 2027 కు మా కళాశాలలో అందరూ ప్రవేశము తీసుకోవాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల ఇన్చార్జులు తమ తమ విభాగాలకు విద్యార్థులను తీసుకుని వెళ్లి తమ తరగతి గదులు తమ ప్రయోగశాలలు అన్ని చూపించి వారి వారి సబ్జెక్టుల గురించి కూలంకుషంగా వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.రవి,ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ బి. పరిమళదేవి,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.రఘుపతి రెడ్డి,ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ తలాటు.పర్వీన్,హిస్టరీ




విభాగాధిపతి డాక్టర్ చిట్టెమ్మ,తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎం.అన్వర్,హుస్సేన్,కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు శ్రీమతిటీ.ఝాన్సీరాణి, కంప్యూటర్ అప్లికేషన్ అధ్యాపకులు డాక్టర్ పి.అమర్నాథ్ రెడ్డి,హిందీ అధ్యాపకులు, కే.ఖాజాహుస్సేన్,ఫిజికల్ డైరెక్టర్ ఆసిఫ్ భాష,ఇతర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు!

**శ్రీశైలం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా సర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ,అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.



# శ్రీశైలం దేవస్థానంలోధర్మకర్తల మండలి సమావేశం,!







**శ్రీశైలం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు అధ్యక్షన ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించబడింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు,ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈనాటి సమావేశంలో మొత్తం 42 అంశాలు చర్చించబడ్డాయి. వీటిలో 39 అంశాలు ఆమోదించబడగా, 2 అంశాలను వాయిదావేయడం జరిగింది. ఒక అంశం తిరస్కరించబడింది. సమావేశంలో తీసుకోబడిన ముఖ్యమైననిర్ణయాల గురించి ధర్మకర్తల మండలిఅధ్యక్షులు పోతు గుంట, రమేష్‌నాయుడు వివరించారు. సామాన్య భక్తులకు సౌకర్యార్థం తిరుమలలోని పి.ఎ.సి 5 తరహాలో పబ్లిక్ అమినిటీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి తీర్మానం. సామాన్య భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు శని, ఆది, సోమవారాలు మరియు ప్రభుత్వ సెలవురోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని నిర్దిష్టవేళలో కేవలం ఉదయం మరియు రాత్రి మాత్రమే కల్పించేదుకు నిర్ణయం. మిగిలిన సమయమంతా కూడా అలంకార దర్శనానికి అవకాశం కల్పించడం దాత చేత శ్రీమల్లికార్జునస్వామివారి గర్భాలయంలో బంగారు తాపడంతో నూతనంగా రుద్రాక్ష మండపం ఏర్పాటుకు నిర్ణయం. శ్రీశైలంలో పర్యాటక మరియు రవాణా సౌకర్యాల అభివృద్ధి దృష్ట్యా సీప్లేన్ కార్యకలాపాల మౌలిక సదుపాయాల అభివృద్ధికిగాను ఏరోడ్రమ్ టెర్మినల్ భవన నిర్మాణానికిగాను 1.06 సెంట్ల స్థలమును కేటాయించుటకు ఆమోదము. దేవస్థానములో వివిధ అభివృద్ధి పనులకు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు అంచనాలు రూపొందించి తదుపరి సమావేశంలో చర్చించేందుకు నిర్ణయం ఆలయప్రాంగణములోని శ్రీస్వామివారి పాకశాలను ఆలయ సంప్రదాయరీతిలో కళాత్మకగా తీర్చిదిద్దేందుకు ఆర్నమెంటల్ పనులకు ఆమోదం. ఆలయప్రాంగణములోని శ్రీ అమ్మవారి పాకశాలను ఆలయ సంప్రదాయరీతిలో కళాత్మకగా తీర్చిదిద్దేందుకు ఆర్నమెంటల్ పనులకు ఆమోదం. క్షేత్రాన్ని దర్శించే భక్తుల సౌకర్యార్థం భక్తులరద్దీకనుగుణంగా బి.ఓ.టి ( బిల్ట్ -- ఆపరేట్ - ట్రాన్సఫర్ పద్ధతిలో పబ్లిక్ టాయిలెట్స్ మరియు స్నానపు గదుల నిర్మాణానికి నిర్ణయం శ్రీశైలదేవస్థానం క్షేత్రపరిధిలోని శౌచాలయాలను మరియు స్నానపుగదులను రెండు సంవత్సరాల కాలపరిమితితో సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారిచే నిర్వహింపజేయాలని తీర్మానించడం ఘంటామఠ పునరుద్ధరణ సమయంలో లభించిన నూతన తామ్రశాసనాల వివరణ మరియు విశ్లేషణలను గ్రంథరూపములో ముద్రించేందుకు ఆమోదం.

# రాజీనామా చేయమంటారా రహదారి నిర్మిస్తారా!

వైయస్ఆర్సీపీ ఎంపీటీసీ పొడుగు రత్నం సర్పంచ్,, కూడా చిన్న తల్లి అల్టిమేటశీ

సిపిఐ నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు వైఎస్ఆర్సిపి

**కొయ్యూరు అల్లూరి జిల్లా జనజనవరి 29 (అఖండ భూమి న్యూస్):** పాడేరు అరకు స్థానాల నుండి వైఎస్ఆర్సిపి ఎంపీ ఎమ్మెల్యేలను మూడుసార్లు గెలిపించినప్పటికీ తమ గ్రామానికి రహదారి నిర్మించుకోలేని దౌర్భాగ్య స్థితిలో తాము ఉన్నామని ఎంపీటీసీ పొడుగు రత్నం సర్పంచ్ కూడా చిన్న తల్లి వై ఎస్ ఆర్ సి పి నాయకుడు కూడా రాజబాబు పేర్కొన్నారు. కొయ్యూరు మండలం నడింపాలెం నుండి ఎం మాకవర వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ గత నాలుగు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షకు వైఎస్ఆర్సిపి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో గురువారం ఎంపీటీసీ పొడుగు రత్నం సర్పంచ్ కూడా చిన్న తల్లి మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ ప్రజాప్రతినిధులుగా అరకు పాడేరు నియోజకవర్గం నుండి వరుసగా మూడుసార్లు గెలిపించుకున్నప్పటికీ కిలోమీటర్ రహదారిని నిర్మించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎం మాకవరం రహదారి నిర్మాణానికి కోటి ఎనిమిది లక్షలు నిధులు మంజూరు అయ్యాయని గతంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఎంపీ మాధవి శిలాఫలకాలు వేశారు తప్ప రోడ్డు మాత్రం పూర్తి కాలేదన్నారు. అనంతరం గెలిచిన వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఉన్నప్పటికీ తమ రహదారి పరిస్థితి పై అనేకమార్లు తెలియజేసినప్పటికీ ఇటువంటి స్పందన కానరాకపోవడం తమ దౌర్భాగ్యం అని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఈ రహదారి నిర్మాణం పై ఎటువంటి ఒత్తిడి తీసుకు రాకపోవడంతో తామంతా సిగ్గుతో తలదించుకొని ఉండవలసిన దుస్థితి నెలకొంది అన్నారు. తమ గ్రామానికి రహదారి నిర్మాణం పై భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన నిరాహారదీక్షకు పార్టీలకు అతీతంగా తామంతా మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా అడవి బాట పేరుతో మన్య ప్రాంతంలో డోలి మోతలు లేని రహదారులు నిర్మిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు కానీ ఆచరణ మాత్రం ఎక్కడ కానరావడం లేదని వారు అన్నారు. ప్రస్తుతం ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పర్యటనలో ఉన్న పవన్ కళ్యాణ్ తమ రహదారి దుస్థితిపై దృష్టి సాధించి రహదారి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తామంతా తమ పదవులకు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు, కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు ధన్యంరాజు కనకరాజు, మాజీ సర్పంచ్ ను కుడుముల రాజు గు మ్మ రాంబాబు పాల్గొన్నారు




# వైపాలెంలో వైసీపీ శ్రేణుల సంబరాలు



**యర్రగొండపాలెం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** నిజం నిలిచింది కూటమి ప్రభుత్వం కుట్ర కూలబడింది అని సర్పంచ్ రామావత్ అరుణా బాయి అన్నారు.గురువారం కూటమి ప్రభుత్వం అక్రమ మద్యం కేసులో అరెస్టయినా వైసీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి బెయిల్ మంజూరైన అవడంతో యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం పట్టణంలోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి పూలమాలలో వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాణ సంచాలం కాల్చి సంతోషంతో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసినటువంటి కుట్ర పై న్యాయస్థానం న్యాయమైన తీర్పు ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి టిడిపి జాతీయ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిల సమావేశంలో పాల్గొన్న జీను మణిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీనుమణి బాబు, ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు పాల్గొని మండలంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఫిబ్రవరి ఒకటో తేదీ కాకినాడ మెక్లోరిన్ గ్రౌండ్లో ప్రమాణ స్వీకార ఏర్పాట్లు పరిశీలించిన టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు



**జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి బాధ్యత స్వీకరించి ఫిబ్రవరి ఒకటో తేదీ కాకినాడ పిఆర్ కాలేజీ మెక్లరిన్ ప్రమాణ స్వీకారం చేసేందుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఏర్పాట్లను రాజ్యసభ సభ్యులు సానా సతీష్, ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, టిడిపి రాష్ట్ర నాయకులు మహాసేన రాజేష్, గుణ్ణం చంద్రమౌళి తదితరులు ఏర్పాట్లు పరిశీలించారు. తెలుగుదేశం పార్టీని సమర్ధవంతంగా నడిపించి జిల్లాలో తిరుగులేని శక్తిగా మలచిన జ్యోతుల నవీన్ ను మళ్లీ నాయకత్వం ఆయన సేవలను గుర్తించి రెండోసారి జిల్లా టిడిపి అధ్యక్షుడిగా నియమించడం తో ఆయన ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

# నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్న



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల ఎం బి పట్నం గ్రామంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణను గురువారం ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు విచ్చేసి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం ఎన్టీఆర్ అని నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత రాజకీయ జన్మనిచ్చింది ఒక్క ఎన్టీఆర్ అని మహిళలకు ఆస్తిలో సమాన హక్కు మహిళలకు రాజకీయాల్లో ఉద్యోగాల్లో సమాన హక్కు కల్పించినది నందమూరి తారక రామారావు అని ఆయన కొనియాడా గ్రామాల్లో అభివృద్ధి వైపు అందరూ కలిసిమెలిసి పనిచేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లి బాపన్నాయుడు అచ్చిరాజులు కుసిరెడ్డి విష్ణుమూర్తి పల్లి శ్రీనివాసరావు రాయపరెడ్డి వెంకటరమణ వర్రె చరణ్ కుమార్ అనకాపల్లి జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కోరు బెల్లి మణి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మహిళా కార్యకర్తలు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పోతులూరులో మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు ఆధ్వర్యంలో అంజు ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం




**ప్రత్తిపాడు, జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామంలో మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు ఆధ్వర్యంలో కాకినాడ అంజు కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురికి అంజు ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పంచాది వీరబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.6 నెలలకొకసారి కంటి వైద్య పరీక్షలు చేసికుంటే కంటి లోపాలను గుర్తించి జాగ్రత్త పడవచ్చన్నారు.గ్రామంలో ఉచిత కంటి వైద్య శిశువును ఏర్పాటు చేసిన అంజు కంటి ఆసుపత్రి వారికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకపల్లి సర్పంచ్ రొంగల నాగేశ్వరావు,ఉపసర్పంచ్ బర్ల చక్రం,నాయకులు నాగులాపల్లి రాంబాబు,శెట్టి అధికారి,చేనుబోయిన నాగార్జున,బొండు చంటబ్బాయి,ఎఎన్ఎం ఉమా మహేశ్వరీ,ఆశా వర్కర్లు,అంజు కంటి ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గండేపల్లి లో అకిరా నేత్రవైద్యాలయం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రారంభించిన గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ



**కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** అకిరా నేత్ర వైద్యాలయం రాజమండ్రి వారు గండేపల్లి గ్రామంలో సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ. కార్యక్రమంలో అధిక సంఖ్యలో గండేపల్లి గ్రామ ప్రజలు వచ్చి పరీక్షలు చేయించుకుని ఆపరేషన్ నిమిత్తం అవసరమైన వారిని రాజమండ్రి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పాటు మా గ్రామంలో పేదవారికి ఇచ్చిన ఉచితంగా నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన మందులు శస్త్ర చికిత్సలు నిర్వహించిన అకిరా వైద్యాలయం డాక్టర్స్ కు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సీనియర్ ఆప్టోమిస్ట్ బాలకృష్ణ, పిఆర్వో రోషన్, ప్రవీణ్, సాయి, టెక్నీషియన్ సురేష్, ఆళ్ల సత్తిబాబు, ఇనప కోళ్ల సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## కోడుమూరు పట్టణ వ్యాపారుల సైతం స్పందిస్తూ మన ఊరు జాతరకు విరాళాలు



**కోడుమూరు జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి తిరుణాల సందర్భంగా జరుగుచున్న క్రీడలు సంస్కృతి క కార్యక్రమాలు నిర్వహణకు అండగా నిలుస్తున్నారు కోడుమూరు జాతర ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు ఆర్థిక సహకారం అందించేందుకు అందించేందుకు ఎల్లప్పుడు ముందు ఉంటామని కోడుమూరు పట్టణ వ్యాపారులు ముందు ఉంటాం అంటున్నారు

## శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి 46 వ వార్షిక మహోత్సవములు





**గోకవరం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** గోకవరం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి వద్ద గురువారం ఉదయం గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి కల్యాణ మరియు కలసస్థాపన మహోత్సవములు అత్యంత వైభవంగా జరిగింది. గోకవరం మండలం లోని అన్ని గ్రామాల విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు సహకారంతో సుమారుగా 2000 మందికి అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో విరజిల్లాయి.

## రంప ఎర్రంపాలెంలో గురువారం నుండి పాండవుల తీర్థం

### గురువారం నుండి ఐదు రోజులు తీర్థం..



**గోకవరం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలంలోని రంప ఎర్రంపాలెం గ్రామంలో పాండవుల మెట్ట వద్ద ఐదు రోజులపాటు జరిగే పాండవుల తీర్థానికి రంప ఎర్రంపాలెంలో ఆ ప్రాంతమంతా సుందరంగా ,మనోహరంగా ముస్తాబయింది. గురువారం నుండి ప్రారంభమయ్యే ఈ పాండవ తీర్థానికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. పవిత్ర భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని ఏటా ఇక్కడ ఐదు రోజులు పాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నట్లు తీర్థం నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది తీర్థాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తీర్థం సందర్భంగా పాండవుల మెట్టను విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ పాండవుల తీర్థానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివస్తుంటారు. తీర్థం సందర్భంగా ఇక్కడ పలు క్రీడా పోటీలు, సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి రోజున ఆలయానికి వచ్చే భక్తులకు భారీ ఎత్తున అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## అయ్యన్నను సత్కరించిన ఎం బి పట్నం టిడిపి నాయకులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఎంబి పట్నం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడిని ఎంబి పట్నం తెలుగుదేశం పార్టీ నాయకులు తన చిత్రపటంతో గల బహుకరణ ఇచ్చి సత్కరించారు ఈ కార్యక్రమంలో వర్రె తాతబాబు పల్లి బాపన్న నాయుడు కుసిరెడ్డి విష్ణుమూర్తి వర్రే చరణ్ కుమార్ రాయపరెడ్డి వెంకటరమణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అగ్ని బాధితులకు దాతలు, దానధర్మ ట్రస్ట్ 50 వేలు ఆర్థిక సహాయం

### 25 వేలు విలువైన సామాగ్రి దుస్తులు పంపిణీ





**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన రత్నకుమారి కుటుంబానికి పలువురు దాతలు అండగా నిలిచారు. మండలంలోని నల్లగొండ పంచాయతీ కొత్తవీధి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సంపరి రత్నకుమారి తాటాకిల్లు దగ్ధమై సర్వం కోల్పోయి బాదిత కుటుంబం కట్టు బట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ పలువురు దాతలతో పాటు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు తెలియజేయడంతో ట్రస్ట్ ప్రతినిధులు దాతలు స్పందించారు. ప్రసాద్ ఆధ్వర్యంలో దాతలు మరియు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సమకూర్చిన మొత్తం బాధితురాలు రత్నకుమారి కి అందజేశారు. 50 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 వేల రూపాయలు విలువచేసే వంట పాత్రలు సామాగ్రి నిత్యవసర సరుకులను కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మహిళా కన్వీనర్ జుర్రా గౌరీ పార్వతి చేతుల మీదుగా అందజేశారు. స్థానిక సర్పంచ్ జంపా రాజకుమారి, ఉపాధ్యాయులు లోపల కిరణ్, బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్, టిడిపి సోషల్ మీడియా కన్వీనర్ జంపా వెంకటరమణ, మాదల లోవరాజు, దుచ్చరి కృష్ణంరాజు కాకరి లక్ష్మణరావు తదితర పలువురు బాధిత కుటుంబీకులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించే విధంగా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## మహిళలపై జరుగు అసాంఘిక,,సైబర్ క్రైమ్ గురించి మహిళలు జాగ్రత్తగా ఉం డాలి.డిఎస్పి.వెంకటరామయ్య





**పత్తికొండ జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** మహిళలపై జరుగు అసాంఘిక కార్యక్రమాలు సైబర్ క్రైమ్ అంశాల గు రించి పత్తికొండ.డిఎస్పి.వెంకట్రామయ్య గురువారం పత్తికొండ పట్టణంలో ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో మహిళలపై జరు గు అసాంఘిక కార్యక్రమాలగురించి మ రియు సైబర్ క్రైమ్ తగు అంశాలపై డిఎ స్పి,మరియు కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నట్లు సిఐ జయన్న తెలిపారు.

## నామినేషన్ దాఖలు చేసిన షేక్ ఇర్ఫానా బేగం షేక్ మున్ను భాయ్

### -20వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో 20 వ వార్డు బిసి మహిళ రిజర్వేషన్ రావడంతో షేక్ ఇర్ఫానా బేగం మున్ను భాయ్ మొదటి నామినేషన్ సెట్ ను గురువారం దాఖలు చేశారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ మున్ను భాయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం తో పాటు అన్ని జిల్లాల్లో అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతుందని అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, వినయ్ రెడ్డిల సహకారంతో మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్రీ స్వామి శ్రీస్వామిఅమ్మవార్ల ను దర్శించుకున్న బుడ్డా,









**శ్రీశైలం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,వైసీపీ ప్రభుత్వ దుష్టపాలనలో పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాద కల్తీని సిట్ నిర్ధారించడంతో నేడు ఎన్డీయే కూటమి శ్రేణులతో కలిసి శ్రీశైల భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవస్థానం నందు శుద్ధి, పూజా కార్యక్రమం నిర్వహించిన గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి .తిరుమల తిరుపతి వెళ్లే ప్రతి భక్తుడు కళ్ళకు అద్దుకుని స్వీకరించే పవిత్ర ప్రసాదమైన లడ్డూలను తన ఐదేళ్ల పాలనలో నెయ్యి బదులు కెమికల్స్ వాడి కల్తీ చేయించాడు జగన్ మోహన్ రెడ్డి. ఇది భక్తుల మనోభావాలతో చెలగాటమాడిన మహా పాపం. 60 లక్షల లీటర్ల రసాయనాలతో తయారుచేసిన 20 కోట్ల లడ్డూలు ప్రజల ఆరోగ్యాన్ని హరించాయి. అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు,,,,

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగ, ఎస్. కృపా కూచిపూడి కళాక్షేత్రం, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో సిద్ధివినాయక, శివాష్టకం, ఆనందతాండవం, మహిషాసురమర్ధిని, లింగాష్టకం, భో...శంభో, కాలభైరవాష్టకం తదితర గీతాలకు వినీత, దీప్తి, అఖిల, అమృత, అనూశ్రీ, అనూహ్య, హర్షిత, శుభశ్రీ, స్నేహ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని వదలని వైసిపి నాయకులు



**క్రిష్ణగిరి జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ని సైతం వదలకుండా కోట్లాది రూపాయలను వైసీపీ నాయకులు తమ స్వంత ఖజానకు మళ్లించుకున్నారని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ఆరోపించారు. గురువారం మండలంలోని అమకతాడు గ్రామంలో మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ కు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రధమంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే కెయి శ్యాం కుమార్ కు విన్నవించి పరిష్కరించాలని అర్జిలను ఇచ్చారు. గ్రామ ప్రజలు ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ గత వైసిపి పాలకులు తమ స్వార్ధ రాజకీయాల కోసం దేవుళ్లను సైతం వదలలేదని, తమ ధన దాహానికి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డును కల్తీ నెయ్యి తో చేసి 251కోట్ల రూపాయలను వైసీపీ నాయకులు తమ స్వంత ఇళ్ల తరలించారని విమర్శించారు. ప్రజలు పరమ పవిత్రంగా భావించే శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి ప్రజల మనోభావాన్ని దెబ్బతీసిన వైసిపి నాయకులకు భగవంతుడు తగిన శాస్తి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాలకొండ నబి సాహెబ్ సీనియర్ నాయకులు మర్రి శ్రీరాములు టిడిపి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు, ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఎల్వి ప్రసాద్ టిడిపి మండల కార్యదర్శి గురుస్వామి, తెలుగు యువత అధ్యక్షులు యస్ ఎండి రఫీ, వీరభద్రుడు సుధాకర్ వెంకటేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ గోల్డ్ క్లబ్ కి అరుదైన గౌరవం



**కాకినాడ జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సత్ఫలితాలు ఇవ్వడమే కాక రోటరీ బ్లడ్ బ్యాంక్ ద్వారా ప్రాణదానం చేస్తున్నారని సికింద్రాబాద్ రోటరీ సైనిక్ పురి క్లబ్ పూర్వ అధ్యక్షులు ఎం శ్రీహరి కొనియాడారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీహరి పాల్గొని రోటరీ డిస్ట్రిక్ట్ తాలూకు 3150 ఫ్లాగ్ ను పిడిజి డాక్టర్ ఎస్ వి ఎస్ రావు కు అందజేశారు. శ్రీహరి మాట్లాడుతూ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో సమాజ అవసరాలు కనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడ మే కాక ఆపదలో ఉన్న రోగులను రక్షించడానికి బ్లడ్ బ్యాంకు ద్వారా నిరంతరం అందిస్తున్న సేవ ఎందరి జీవితాల్లో కొత్త వెలుగులు ని నింపుతోందని కొనియాడారు. తమ క్లబ్బు కూడా బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా ఆ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని వివరించారు .రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ను సందర్శించడం ఆనందంగా ఉందని శ్రీహరి చెప్పారు. ఈ క్లబ్ లో ప్రముఖ వైద్యులు సభ్యులుగా ఉండడం వరంగా ప్రస్తావిస్తూ ఆరోగ్య సమాజానికి వీరి సేవలు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని శ్రీహరి కొనియాడారు. హ్యాపీ స్కూల్స్ రోటరీ ప్రాజెక్ట్ పేరిట పాఠశాలల్లో చేస్తున్న కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తున్నాయని శ్రీహరి అభినందించారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకో రావడం ద్వారా సత్వర సేవలు అందించడానికి వీలు కలుగుతోందని బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ ముత్తా నవీన్ కార్యదర్శి నల్లమిల్లి మాచారెడ్డి లను ఈ సందర్భంగా ప్రశంసించారు. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు డ్రీమ్ ప్రాజెక్టుగా మూడు దశాబ్దాల క్రితం డాక్టర్ ఎస్ వి ఎస్ రావు ఆలోచన చేయడం వాటిని కార్యచరణ రూపంలోకి తీసుకురావడానికి క్లబ్బు సభ్యులందరూ సహాయ సహకారాలు అందించడం నేడు వేలాదిమందికి పునర్జన్మల అందించిన ఘనత దక్కుతుందని శ్రీహరి ప్రశంసించారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ టీవీ గోపీనాథ్ మాట్లాడుతూ క్లబ్బుకు రోటరీ ఫ్లాగ్ ను అందజేసిన శ్రీహరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ తమ డిస్ట్రిక్ట్ కు చెందిన రోటరీ ఫ్లాగ్ ను శ్రీహరికి అందజేశారు .డాక్టర్ గోపి మాట్లాడుతూ రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాల నిర్వహణకు సేవా భావం కలిగిన సభ్యులు మరియు దాతలే సహకారమే అందుకు ప్రధాన కారణమని అన్నారు. విద్యా వైద్య క్రీడా మరియు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం శ్రీహరిని శాలువా జ్ఞాపికలతో సత్కరించారు .కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి సభ్యులు చిక్కం రామచంద్ర రావు తొ పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## అవినీతిని ప్రశ్నిస్తే సిపిఐ నాయకులపై దాడులు చేస్తారా..



**వెల్దుర్తి జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** అధికార పార్టీ నాయకులకు మడుగులోత్తుతున్న డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష పైచట్టపరమైన చర్యలు తీసుకోవాలి డోన్ మండల కార్యదర్శి నారాయణ పై సీఐ దాడిని ఖండించిన సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి.టీ కృష్ణ... డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో అధికార పార్టీ నేతలు చేస్తున్న అవినీతిని బయటపెట్టిన డోన్ మండల సిపిఐ కార్యదర్శి నారాయణపై డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాషా దాడి చేయడం హేయమైన చర్య.. డోన్ రూరల్ పోలీస్ స్టేషన్లో జాతీయ ఉపాధి హామీ పథకం పై జరుగుతున్న అవినీతిపై ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన మండల కార్యదర్శి నారాయణ పై అధికార పార్టీ ఎమ్మెల్యే చెప్పాడు అని తనకు సంబంధం లేకపోయినా డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాషా దాడి చేయడం ఎంతవరకు మంచి పనో ఆలోచించుకోవాలి. ఆ సీఐపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టీ కృష్ణ డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

## గుంటి రంగస్వామి తిర్నాలకు పత్తికొండ ఎమ్మెల్యే కేయి శ్యాంబాబు







**వెల్దుర్తి జనవరి 29 (అఖండ భూమి న్యూస్) :** మండల పరిధిలోని సూదేపల్లి గ్రామపంచాయతీ మజర గుంటుపల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి గుంటి రంగస్వామి తిరుణాలకు పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు హాజరయ్యారు. ముందుగా గుంటి రంగస్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని టిడిపి నాయకులతో కలిసి గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో పురవీధుల గుండా తిరిగి సమస్యలు ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ప్రజల్ని కోరారు. ఈ సందర్భంగా గ్రామ నాయకుడు వెంకటరాముడు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ రేపు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నాము అన్నారు. గెలుపొందిన వృషభ రాజుల యజమానులకు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే వెంటా టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు, టిడిపి మండల అధ్యక్షులు టి బలరాం గౌడ్, టిడిపి యువ నాయకులు బోగోలు అమర్నాథ్ గౌడ్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలుర) ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్. జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎస్ ఎస్ సి విద్యార్థులు ఆత్మవిశ్వాసం తో కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. గురువారం దేవరకద్ర మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలుర)ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఎస్ ఎస్ సి పరీక్షలు సమీపిస్తున్న నేపద్యంలో విద్యార్థులు ఆందోళన చెందకుండా ఆత్మవిశ్వాసం కష్టపడి చదవాలని, చదువును నిర్లక్ష్యం చేయ వద్దని సూచించారు విద్యార్థులకు అందుతున్న వసతులు, బోధన విధానం తదితర అంశాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ , పదవ తరగతి విద్యార్థుల ఎ , బి సెక్షన్ తరగతి గదులను సందర్శించి బోధన ప్రక్రియను గమనించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు ప్రస్తుతం ఏ అంశాలు చదువుతున్నారు, ప్రాక్టికల్ ల్యాబ్ తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా, ఇంటర్మీడియట్ పూర్తయ్యాక భవిష్యత్తులో ఏమి చేయాలనుకుంటున్నారు అనే విషయాలపై పలు ప్రశ్నలు అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు నిరంతరం కెరీర్ కౌన్సిలింగ్ అందిస్తున్నారా అనే అంశంపై ఉపాధ్యాయులను ప్రశ్నించిన కలెక్టర్, విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల సాధనలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును మాత్రం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని, విద్యే వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని సూచించారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే అంశంపై కూడా విద్యార్థులను ప్రశ్నించారు.పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి భయం లేదా ఆందోళనకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో చదవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని, ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పిల్లలకు పరిశుభ్రమైన, పోషక విలువలు గల, రుచికరమైన ఆహారం అందేలా వంట సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.

అఖండ భూమి

శుక్రవారం 30-01-2026

# కాంగ్రెస్, సిపిఐ పార్టీల అభ్యర్థులను గెలిపించాలి

ప్రజలను కోరిన డిసిసి అధ్యక్షులు ఐలయ్య....



**యాదగిరిగుట్ట జనవరి 29. (అఖండభూమి న్యూస్):** ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్, సిపిఐ పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ప్రజలను కోరారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ఆయన కాంగ్రెస్, సిపిఐ పార్టీల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 12 వార్డులు, ఆలేరు మున్సిపాలిటీలో 12 వార్డులలో కాంగ్రెస్--సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో పట్టణాల అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు, యాదగిరిగుట్టతో పాటు ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాకుండా చేతులతో పనులు చేస్తోందని అన్నారు. రైతు నుంచి మహిళ, యువత నుంచి పేదల వరకు ప్రతి వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని పాలన సాగిస్తోందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోందని తెలిపారు.మహిళలకు వడ్డీలేని రుణాలు, రైతులకు రైతు భరోసా, యువతకు ఉపాధి అవకాశాలు వంటి సంక్షేమ పథకాలు ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు.రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో ముందుకు సాగితే విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి



ఫిబ్రవరి 2న గ్రామీణ స్థాయి నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి...

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ పిలుపు...

**ఆలేరు జనవరి 29. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఫిబ్రవరి 2న ఉపాధి హామీ చట్టం అమలు రోజులు పురస్కరించుకొని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జై రాంజీ చట్టాన్ని రద్దుచేసి, ప్రస్తుత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ స్థాయిలో నిరసన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 2005లో గ్రామీణ పేదల కోసం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేదలకు జీవనాధారంగా ఉపయోగపడుతుందని కితాబిచ్చారు. 2005లో అమల్లోకి వచ్చిన ఉపాధి హామీ చట్టం ద్వారా గత 15 సంవత్సరాలలో దేశవ్యాప్తంగా 9.98 లక్షల కోట్లు ఖర్చు చేసి, 4700 రోజుల పని దినాలను కూలీలకు కల్పించాలని వివరించారు. కోట్లాదిమంది గ్రామీణ పేదలకు ఇది జీవించే హక్కు, బ్రతికే ఆధారం, బేరం ఆడే శక్తిని ఇచ్చిందని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తుల కోసం తీసుకువచ్చిన 2025 జి రాంజీ కొత్త చట్టం పేదల బతుకులపై ప్రాణాంతకమైన దాడి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త చట్టం 125 రోజుల పని అని చెబుతూ, గ్రామీణ ఉపాధి హామీ కూలీలను మోసం చేసేందుకు పచ్చి బూటకం (నాటకం) ఆడుతున్నారని ఆరోపించారు. ఈ చట్టంలో కార్మికులకు హక్కులు, సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత చట్టం ప్రజలకు ఉపయోగపడితే, నూతన చట్టం ధనిక వర్గాలకు ఉపయోగపడే విధంగా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆరోపించారు. పాత చట్టం రైతులకు ఉపయోగపడిందని గుర్తు చేశారు. గ్రామీణ అభివృద్ధికి, పేదల కొనుగోలు శక్తి, మహిళలకు భద్రత, సామాజిక న్యాయానికి అండగా 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఉందని కొనియాడారు. 2025లో నరేంద్ర మోడీ తీసుకువచ్చిన చట్టం గ్రామీణ పేదలకు తీరని నష్టం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ఈ చట్టం దాడి చేస్తుందని తెలిపారు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలపై దాడిని పెంచేందుకు ఈ చట్టం ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రోడు చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ చట్టం మొత్తం గ్రామీణ సమాజంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. మోడీ తీసుకువచ్చిన నూతన చట్టం రద్దుచేసి, 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 2న దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలలో గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, సన్న, చిన్న కారు రైతులు, పేదలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు....

# కార్మికులను కట్టు బానిసలుగా చేసి, యాజమాన్యాలకు అనుకూలంగా రూపొందించిన నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలి

నాలుగు లేబర్ కోడ్ల అమలును తక్షణమే ఉపసంహరించుకోవాలి....

బిజెపి ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజల సహకరించాలి....

ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్ధన్....



**ఆలేరు జనవరి 29. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంటులో స్వేచ్ఛాయుత వాతావరణం ప్రతిపక్షాలకు కల్పించకుండా, గందరగోళం మధ్యలో ఎలాంటి చర్చ లేకుండానే 2019, 20 లో ఆమోదించిన నూతన లేబర్ కోడ్ల ద్వారా కార్మిక వర్గంపై గొడ్డలిపెట్టుగా రూపొందించిన నూతన కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్లో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నూతన లేబర్ కోడ్లలో కార్మిక వర్గానికి సామాజిక భద్రత లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులను కట్టు బానిసలుగా యాజమాన్యాలకు అప్పజెప్పి, కార్మిక వర్గం రక్తాన్ని జలగల్ల పీల్చి పిప్పి చేసేందుకు బిజెపి ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్లను రద్దు చేసేందుకు కార్మిక వర్గం ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు రాజకీయాలకు అతీతంగా అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజల సహకరించి, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గీతా కార్మిక సంఘం నా జిల్లా సీనియర్ నాయకులు డొంకెన శ్రీహరి, జిల్లా నాయకులు యేలగందుల సిద్ధులు, కళ్లెపు చంద్రయ్య, పంజాల మురళి, బీబీనగరం నరసింహులు, సుంచు రాములు, అంజయ్య, ప్రజాసంఘాల నాయకులు తమ్మడి అంజయ్య, వంగాల నరసింహారెడ్డి, చిరబోయిన కొమురయ్య, కడకంచి బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకునికి కనీసం మర్యాద ఇవ్వని మోడీ నైజం

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేఖ ఆరోపణ...





**హైదరాబాద్ జనవరి 29. (అఖండభూమి న్యూస్):** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్లమెంటులో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి కనీసం మర్యాద ఇవ్వకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవహరించడం బాధాకరమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ రేఖ బోయలపల్లి అన్నారు. మోడీ అహంకారం ప్రదర్శించినప్పటికీ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ రాజకీయ పరిపక్వతతో ఆ కార్యక్రమం రూపాయలు ఇవ్వడం గొప్ప విషయంగా ఆమె అభివర్ణించారు. ప్రతిపక్ష నాయకునికి సాంప్రదాయంగా ముందు వరుస సహకరించడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్దేశపూర్వకంగానే రాహుల్ గాంధీని అవమానించారని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వైఖరిని ఈ సందర్భంగా ఆమె తప్పు పట్టారు. ఇది సాధారణ ప్రోటోకాల్ లోపం కాదని, ఇది ప్రజాస్వామ్య సాంప్రదాయాలు, రాజ్యాంగ విలువలకు విరుద్ధమైన రాజకీయ ప్రవర్తన అని స్పష్టం చేశారు. బిజెపి రాజకీయ సాంస్కృతి లో చోటు చేసుకున్న ఆందోళనకరమైన మార్పుకు ఈ చర్య ప్రతీక అని వ్యాఖ్యానించారు. 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న ప్రజాస్వామ్య సంస్థలకు, రాజ్యాంగ విలువలకు, ప్రతిపక్ష గౌరవానికి ఎప్పుడు ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతిపక్ష నేతను ఇంతగా అవమానకరంగా వ్యవహరించిన దాఖలాలు గతంలో ఎప్పుడూ లేవని చెప్పారు. దీనికి భిన్నంగా రాహుల్ గాంధీ ఈ ఘటనపై మౌనం, గౌరవం, గాంభీర్యంతో స్పందించడం ఆయన సంస్కారం, పెంపకం, విలువల ఆధారిత నాయకత్వానికి నిదర్శనమని కొనియాడారు. ఇది బలహీనత కాదు, సిద్ధాంతాలు, విలువలపై నిర్మితమైన బలమైన నాయకత్వానికి ప్రతిరూపం అని అన్నారు. దేశానికి అవసరమైనది విభజన, అవమానం, అహంకార రాజకీయాలు కాదు అని చెప్పారు. ఐక్యత, సమన్వయం, గౌరవం, ప్రజాస్వామ్య బలపాటే లక్ష్యంగా పనిచేసే రాహుల్ గాంధీ రాజకీయ సైద్ధాంతిక నిబద్ధతకు కట్టుబడి పనిచేస్తున్నారని చెప్పడానికి ఈ సంఘటననే ఉదాహరణ అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన వైఖరి మార్చుకోవాలని సూచించారు. లేకుంటే దేశ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు...

## మహబూబ్‌నగర్ 57వ వార్డు: భాజపా అభ్యర్థిగా ఎస్. కృష్ణ మోహన్ రెడ్డి నామినేషన్



**మహబూబ్‌నగర్. జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల పర్వంలో 57వ వార్డులో భాజపా పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఎస్. కృష్ణ మోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మరియు పెద్ద సంఖ్యలో ప్రజల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. నామినేషన్ సమయములో కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, "57వ వార్డులో ప్రజల సంక్షేమం, అభివృద్ధి పనులు, శాంతి భద్రత, విద్యార్థుల విద్యావకాశాలు, వృద్ధులు, మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.భాజపా నాయకులు ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించి, పార్టీ విధానాల మేరకు వార్డు అభివృద్ధి, ప్రజాసేవ కార్యక్రమాలను క్రమపద్ధతిగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజల్లో అభ్యర్థి వైపు విశేష ఉత్సాహం నెలకొని, స్థానిక సమస్యల పరిష్కారం కోసం మరింత మద్దతు కనిపిస్తోంది. నామినేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగింది అని అధికారులు తెలిపారు. 57వ వార్డు వోటర్లు తమ భవిష్యత్తును నిర్ణయించడానికి సిద్ధమవుతున్నారు. ఎన్నిక ఫలితం ప్రజల అభ్యర్థి కర్తవ్యపరమైన, అభివృద్ధి దిశలో వోట్ వేసే నిర్ణయంపై ఆధారపడనుంది.

## 36 వార్డులకు రెండవ రోజు 52 నామినేషన్లు

-కాంగ్రెస్ 26, బిజెపి 12, బీఆర్ఎస్ 8, ఎంఐఎం 3, ఇండిపెండెంట్ లు 2, బీఎస్పీ 1,

-చివరి రోజు వందకు పైగా నామినేషన్లు రావచ్చని అంచనా వేస్తున్న అధికారులు..

-వనజారెడ్డి సస్పెండ్, కలెక్టర్ నామినేషన్ సెంటర్ల పరిశీలన, భయం భయం లో అధికారులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి: 29 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, పట్టణం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ సెంటర్లను గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా అధికారులతో కలిసి పరిశీలించారు. రిటర్నింగ్ అధికారిని, బాలికల ఉన్నత పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు విధులకు ఆలస్యంగా రావడంతో జిల్లా కలెక్టర్ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా చర్యలు తీసుకుంటూ సస్పెండ్ చేశారు. బుధవారం మున్సిపల్ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ అంకిత్, గురువారం కలెక్టర్ త్రిపాటి నామినేషన్ సెంటర్ ను పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేయడంతో రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది ఏ చిన్న తప్పు జరిగిన ఎలాంటి చర్యలు చేపడతారో నని భయంతో ఉన్నారు. రీపోలింగ్కు అవకాశం కల్పిస్తే మున్సిపల్ కమిషనర్లను బాధ్యులను చేస్తామని చెప్పడంతో అధికారులు అలర్ట్ అయ్యారు. మూడవ రోజు ఇలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలకు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

## దేవరకద్ర మున్సిపాలిటీ: నామినేషన్ల స్వీకరణ సజావుగా, భద్రతా చర్యలు కఠినంగా జిల్లా అధికారులు పరిశీలన






**మహబూబ్ నగర్, జనవరి 29 (అఖండ భూమి న్యూస్):** దేవరకద్ర మున్సిపాలిటీలో రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ విజయవంతంగా, ప్రశాంతంగా సాగుతోంది. ఈ మేరకు సాధారణ పరిశీలకులు కాత్యాయిని దేవి, ఐ.ఏ.ఎస్. మరియు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విజయేంద్ర బోయి గురువారం నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా చర్యలు, నామినేషన్ల స్వీకరణ విధానాలను సమీక్షించారు. జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు, "నామినేషన్ దాఖలుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థులు సలహాలు, సూచనలు పొందవచ్చు. నామినేషన్‌కు కావలసిన డాక్యుమెంట్లను చెక్ లిస్ట్ ప్రకారం సమీక్షించి, మాత్రమే దాఖలు చేయాలి" అని అన్నారు. నామినేషన్ల చివరి రోజు జనవరి 30వ తేదీని దృష్టిలో పెట్టుకుని, ఎక్కువ రద్దీ ఉంటే అంతేకాకుండా కేంద్రాల్లో అదనపు సిబ్బంది, క్యూలైన్ల సక్రమ నిర్వహణకు సూచనలు జారీ చేశారు. అలాగే, నామినేషన్ల వివరాలు రిజిస్టర్లో సమయానుగుణంగా నమోదు చేయాలని, భద్రతా లోటులు రాకుండా పోలీస్ శాఖతో సమన్వయం పెంచాలని ఆదేశించారు. పూర్తి ప్రక్రియ పారదర్శకంగా, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించబడేలా కట్టుదిట్టం చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాల కోసం పునరంకితం అవుదాం



**ఆలేరు జనవరి 29.(అఖండభూమి న్యూస్):** దేశంలో దోపిడి రహిత సమసమాజ నిర్మాణం కోసం నిరంతరం పోరాడుతూ అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా కుల రంకితం అవుదామని కాంగ్రెస్ నాయకులు గడ్డం సిద్ధులు అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కోరంపాక గ్రామంలో గల సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో బెతకబోయిన సత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు గుర్రాల బాలరాజు, చాడ రాజు, తోడేటి నరేందర్, ఏదునూరి భాస్కర్, మాటూరి నరసింహులు, బొమ్మెన ఉప్పలయ్య, గంగుల శ్రీనివాస్, బండ వీర మల్లయ్య, అంకిరెడ్డి శ్రీనివాస్, పాపకారి మాధవరెడ్డి, శివ రాములు, విశ్వనాథ్, సత్తయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను పట్టుకున్న తహసిల్దార్



**రాజపేట జనవరి 29. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాధపురం గ్రామ రెవిన్యూ పరిధిలోని వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న యాదగిరిగుట్ట మండలంలోని ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఆరు ఇసుక ట్రాక్టర్లను రాజపేట తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఆర్ఐ పల్లెపాటి నరసింహులు, జిపిఓ చింతల గణేష్ బృందం పట్టుకున్నారు. గురువారం పక్క సమాచారం మేరకు తాసిల్దార్ బృందం వాగు వద్దకు వెళ్లగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్న తో ఆరు ట్రాక్టర్ పోలీసుల సహాయంతో పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇటీవల 14 ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని 5000 రూపాయలు చొప్పున జరిమానా విధించినప్పటికీ మార్పు రావడంలేదని రైతులు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాక్టర్ యాజమాన్యాలపై, డ్రైవర్ల పై కేసులు నమోదు చేసి భారీ జరిమానా విధించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మరో మారు పునరాగం కాకుండా కఠిన చర్యలు తీసుకొని, సదర్ వ్యక్తుల నుండి లిఖితపూర్వక హామీ తీసుకోవాలని రైతులు సూచించారు....

## చిన్న మేడారంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల





**రాజపేట జనవరి 29. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని కుర్రారం, చల్లూరు గ్రామాలలోని చిన్న మేడారం గ్రామంలో నిర్వహించిన సమ్మక్క సారాలమ్మ జాతరలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క సారాలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థించారు.జాతరకు భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయం పరిసరాలు భక్తి శ్రద్ధలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అయిలయ్య





**తుర్కపల్లి జనవరి 29. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని ధర్మారం, పెద్దతండాలలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన ఇళ్లకు గురువారం నాడు గృహ ప్రవేశ కార్యక్రమం లబ్ధిదారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని లబ్ధిదారులకు గృహ ప్రవేశం చేయించి, సంప్రదాయంగా పట్టుబట్టలు, యాట పొట్టేలు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్న లక్ష్మపూర్ గ్రామంలో అంగన్వాడీ భవనం, సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.